సిద్దిపేట | ఆదివారం | 14-12-2025 | సంపుటి: 3 | సంచిక: 197 | పేజీలు: 8 | వెల:రూ.2/- https://yaadharthavaadhi.in ఎడిటర్: బింగి సత్తయ్య
CIRCULATED IN HYDERABAD, SIDDIPET, SANGAREDDY, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, NIZAMBAD, MAHBOOBNAGAR, KARNOOL, VIJAYAWADA, GUNTUR, RAJAMUNDRY, VIZAG

# ఉప్పల్‌లో ఆద్యంతం ఆనంద క్షణాలు



- మెస్సీతో కలసి ఫుట్ బాల్ ఆడిన రేవంత్
- అపర్ణ మెస్సీపై సింగరేణి టీమ్ విజయం
- మనవడిని మెస్సీకి పరిచయం చేసిన సిఎం రేవంత్
- మెస్సీని కలుసుకున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

04

## ఉప్పల్ స్టేడియంలో అరుదైన ఘట్టం



ఉప్పల్ స్టేడియం వేదికగా జరిగిన ఎగ్జిబిషన్ మ్యాచులో అపర్ణ మెస్సీ టీమ్‌పై సీఎం రేవంత్ నేతృత్వంలోని సింగరేణి టీమ్ విజయం సాధించింది. మెస్సీ అపర్ణ జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ విన్నర్, రన్నరప్ జట్లకు కప్‌లు అందించారు.

## ట్రంప్ దూకుడుపై చట్టసభల్లో ఆందోళన



- భారత్‌పై 50శాతం సుంకాలపై ఆగ్రహం

03

వాషింగ్టన్,డిసెంబర్13: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దూకుడుకు బ్రేక్ వేసేందుకు చట్టసభ ప్రతినిధులు ప్రయత్నిస్తున్నారు. ఇండియాపై అదనంగా 50 సుంకాలను విధిస్తూ ఇటీవల ట్రంప్ ఆదేశాలను జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ ఎత్తుగడను హౌజ్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌కు చెందిన ముగ్గురు ప్రతినిధులు వ్యతిరేకించారు.

## తిరువనంతపురం తీర్పును గౌరవించాల్సిందే



- విజేత బిజెపిని అభినందించిన ఎంపి శశిథరూర్

03

న్యూఢిల్లీ,యదార్థవాది విలేకరి, డిసెంబర్ 13 : తిరువనంతపురం స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన భారతీయ జనతా పార్టీని కాంగ్రెస్ పార్టీ తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ అభినందించారు. ప్రజాతీర్పును తప్పనిసరిగా గౌరవిం చాల్సిందేనని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన పేర్కొన్నారు.

## కోల్‌కతాలో 70 అడుగుల మెస్సీ విగ్రహం



03

- వర్చువల్‌గా ఆవిష్కరించిన ఫుట్‌బాల్ దిగ్గజం

కోల్‌కతా,యదార్థవాది విలేకరి, డిసెంబర్ 13 :ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా' ప్రారంభమైంది. శనివారం మెస్సి కోల్‌కతాకు చేరుకున్నాడు. ఆయనతో పాటు అతడి ఇంటర్ మియామి జట్టు సహచరులు రోడ్రిగో డిపాల్, లూయిస్ సూవారెజ్ ఇండియాకు వచ్చారు.

## సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు

- వెల్లడించిన దక్షిణమధ్య రైల్వే



- వివరాలు 4లో

## నేడు రెండో విడత పల్లె తీర్పు




04

- 3,911 సర్పంచులు, 29,903 వార్డు సభ్యులకు ఎన్నిక
- దాదాపు 28,278 మంది అభ్యర్థులు పోటీ
- ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్
- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

రెండో దశలో 3,911 పంచాయతీలకు సర్పంచులు, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరగనుంది. తెలంగాణ రాష్ట్రంలో రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రం ముగియడంతో, అధికారులు పోలింగ్‌కు సన్నద్ధమయ్యారు. మొత్తం 4,332 గ్రామ పంచాయతీలు, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు రెండో విడతలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ విడతలో ఇప్పటికే 415 సర్పంచ్ స్థానాలు, 8,304 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 3,911 సర్పంచ్ స్థానాలకు 14న ఆదివారం పోలింగ్ జరగనుంది. ఈ స్థానాలకు దాదాపు 28,278 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

హైదరాబాద్,యదార్థవాది విలేకరి, డిసెంబర్ 13 : తెలంగాణలో రెండో దశ పంచాయతీ ఎన్నికలు ఆదివారం జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సామగ్రిని అధికారులు పరిశీలించుకున్నారు. అలానే ఓటు హక్కును వినియోగించుకొనేందుకు పట్టణాల్లో ఉంటున్న ప్రజలు తమ స్వగ్రామాలకు బయలుదేరారు. దీంతో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ నెలకొంది.

## ఈవెంట్ మేనేజర్‌లా రేవంత్ వ్యవహారం

- సమస్యలు పక్కన పెట్టి మెస్సీతో ఆటలా?
- కవిత ఆరోపణలపై విచారణ జరిపించాలి
- బండి పిఆర్‌వో పోస్టుపై ఈటెల ఆగ్రహం



03

హనుమకొండ,యదార్థవాది విలేకరి, డిసెంబర్ 13 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈవెంట్ మేనేజర్‌లా వ్యవహరిస్తున్నారని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ప్రజా సమస్యలు పక్కన పెట్టి మెస్సితో ఫుట్‌బాల్ ఆడుతున్నారని మండిపడ్డారు.

## తిరువనంతపురంలో కాషాయ జెండా

- కార్పోరేషన్ ఎన్నికల్లో లెఫ్ట్ పాలనకు చరమగీతం
- 101 స్థానాలకు 50 సీట్లు గెల్చుకున్న ఎన్‌డిఏ
- కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపు అన్న ప్రధాని

03



## హాస్టల్ విద్యార్థులకు పట్టెడన్నం పెట్టలేరా?

- కలుషితాహారం కేసులు కనిపించడం లేదా
మెస్సీతో ఫుట్‌బాల్ మీదున్న ధ్యాస పిల్లల మీద ఉండదా?
సిఎం రేవంత్‌పై హరీష్ రావు ఆగ్రహం

03



పథకాలు, ఊళ్లు, పట్టణాలు, వీధుల పేర్లు అవసరాన్ని బట్టి మార్చడంలో తప్పులేదు. కొన్ని సందర్భాల్లో అవసరం కూడా. అయితే అవసరంలేని చోట కూడా మార్చడం సరికాదు. ఉపాధిహామీ పథకం పేరు ఇప్పుడు మారింది. దానిని పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా మార్చారు. దీనితో ఒరిగేదేమీ లేదు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉండగా దానిని మార్చడంలో ఔచిత్యం కనిపించడం లేదు. దేశ విభజన, స్వాతంత్రా÷-యనాంతరం అనేక పథకాలు, కట్టడాలు, కాలేజీలు, ఎయిర్‌పోర్టులకు రెహెూ, ఇందిర, రాజీవ్ పేర్లే ఉన్నాయి. ముందుగా వీటిని మార్చాలి. దేశానికి ఈ ముగ్గురే ముఖ్యం కాదు. స్వాతంత్ర్యం కోసం ఎందరో ప్రాణత్యాగం చేశారు. వారి పేర్లు ప్రతిబింబించేలా చూడాలి. అలాగే వక్రీకరించిన చరిత్రను సక్రమంగా మార్చుకోవాలి. ఔరంగాబాద్‌ను శంభాజీనగర్‌గా మార్చడంలో ఔచిత్యం ఉంది. దేశానికి అవసరమైన పేర్లు మార్చాలే తప్ప ఇలా మార్చడంలో ఉన్న లాభమేంటో కేంద్రం వివరించాలి. ఇకపోతే ఇటీవల ఢిల్లీలో ప్రధాని కార్యాలయం సౌత్ బ్లాక్ పేరును మార్చారు. ఇది కొంతవరకు ఫర్వాలేదు. ప్రధాని నివాసం కర్తవ్య పథ్ అన్నది నేటివిటీకి తగ్గట్లుగా ఉంటుంది. వలసవాద మనస్తత్వం నుంచి మనం విముక్తి పొందాల్సిందే. ఇందులో ఎలాంటి అనుమానం అవసరం లేదు. 'వలసవాద మనస్తత్వం' నుండి విముక్తి పొందే చర్యల్లో భాగంగా మొఘల్స్ నుంచి బ్రిటిషర్ల వరకు మన ఉనికిని దెబ్బతీసేలా అనేక పథకాలు, పేర్లు పెట్టారు. చరిత్రను మార్చారు. వాటిని మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చరిత్రను మార్చకుండా మన తరానికి, భావి తరానికి భారత ఔన్నత్యాన్ని తెలియచేయలేము. తెలంగాణలో కూడా కొన్ని పేర్లు మార్చుకున్నాం. తెలంగాణకు అనుగుణంగా మార్చుకున్నాం. ఎనిమిది శతాబ్దాల ఇస్లామిక్ పాలన చిహ్నాలను, పేర్లను, చారిత్రక కట్టడాలను మార్చడం ద్వారా భారతదేశ ప్రాచీన సాంస్కృతిక గుర్తింపును పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తున్న తీరు స్వాగతించాల్సిందే. కుహనా లౌకిక వాదులు చరిత్రకు వక్రభాష్యాలు చెబుతున్నారు. చరిత్రను మసకబార్చే ప్రయత్నాలు సాగాయి. వలసవాద పాలకులను ఘనంగా కీర్తిస్తూ సాగరు. చరిత్ర అంతా వారిచుట్టే సాగేలా చేశారు. మొఘల్స్, బ్రిటిషర్లు తప్ప మన చరిత్ర అంటూ లేకుండా చేసారు. ఇదంతా ఓ పథకం ప్రకారం సాగింది. ఇలాంటి వారి చరిత్రను మార్చాలి. దేశ సంస్కృతిని దెబ్బతీసిన దుర్మార్గుల చరిత్రలను ముందు మార్చాలి. భారతదేశ అసలు చరిత్రను ఆవిష్కరించుకోవాలి. ఇకపోతే 2016లో ప్రధానమంత్రి అధికారిక నివాసం పేరును 'లోక్ కళ్యాణ్ మార్గ్'గా మార్చారు. అదేవిధంగా, రాజ్‌పథ్ పేరును 'కర్తవ్య పథ్'గా మార్చారు. తాజాగా రాష్ట్ర గవర్నర్ల అధికారిక నివాసాలైన రాజ్ భవన్‌ల పేరును 'లోక్ భవన్'గా మార్చారు. అన్ని రాష్ట్రాల్లో పేర్లు మారి పోయాయి. ఇప్పుడు ప్రధాని కార్యాలయానికి 'సేవాతీర్థ్' అని నామకరణం చేశారు. నగరాలు,వీధుల పేర్లు మార్చడంతో పాటు పాఠ్యపుస్తకాలలో చరిత్రను తిరగరాయాలి. శాస్త్రీయ అధ్యయనాల ఆధారంగా మన చిత్రకు ముందు ప్రాధాన్యం ఇవ్వాలి. మన చరిత్రను మకిలి చేసిన చరిత్ర పాఠ్యాలను తొలగించాలి. రాజ్‌భవన్ అంటే.. గవర్నర్ నివాసం అనుకుంటున్నారు కానీ, దాని వెనుక వలసవాద బానిసత్వం వుందని ఇప్పటి తరానికి అసలే తెలియదు. ఈ అర్థం ప్రజాస్వామ్యంలో ఎవరూ పాటించరు. కానీ, గవర్నర్‌లు గీత దాటి పోతున్నారు. రాజ్యాంగాన్ని ధిక్కరిస్తున్నారు. రాజకీయాలు చేస్తున్నారు. గవర్నర్ పేరు మీద ప్రభుత్వం నడిచినా, ఆయనకు ఎలాంటి అధికారాలు వుండవని రాజ్యాంగం స్పష్టం చేస్తున్నది. కానీ గవర్నర్ల వ్యవస్థనే తొలగిస్తే అందరూ హర్షిస్తారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు కంటిలో నలుసుగా, కేంద్రానికి తాబేదార్లుగా మారుతున్నారు. కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో గవర్నర్లు వ్యవహరించే తీరే దీనికి తాజా ఉదాహరణ. వీరి రాజకీయాలన్నీ రాజ్‌భవన్ వేదికగానే నడుస్తున్నాయి. గవర్నర్ల వ్యవస్థను మారిస్తే మంచిది. దేశ రాజ్యాంగం, సమాఖ్య వ్యవస్థను, సుప్రీంకోర్టు, ఎన్నికల సంఘంతో సహా అన్ని రాజ్యాంగ వ్యవస్థలను మరింతగా బలోపేతం చేయాల్సి ఉంది. ఒకేదేశం ఒకే ప్రజ, ఒకే చట్టంతోనే ఇది సాధ్యం అవుతుంది. రాజ్‌భవన్ అయినా, లోక్‌భవన్ అయినా గవర్నర్ల పాత్రలో మార్పేమీ వుండదు. సేవాతీర్థం, లోక్ కళ్యాణ్ మార్గ్, కర్తవ్యపథ్, లోక్‌భవన్ వంటి పేర్లు నేటివిటీకి తగినట్లుగా ఉన్నా..ప్రజల జీవితాల్లో పెద్దగా మార్పు గోచరించదు. రైతుకి మద్దతు ధరలు కల్పించడం కార్మికుడికి భరోసా ఇవ్వడం యు-వతకు ఉద్యోగం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా గుర్తించి అందుకు అనగుణంగా తీసుకునే చర్యలు మాత్రం ప్రభావితం చూపుతాయి. ముందుగా మన భారత చరిత్రను ప్రముఖంగా ప్రజలకు తెలియచేయాలి. వలసవాద ప్రచారాలను తిప్పికొట్టాలి. మన దేశీయ విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి. విదేశీ విద్యా ప్రభావాన్ని తగ్గించాలి. మన సంస్కృతానికి ప్రాధాన్యం ఇవ్వాలి. దేశంలో ప్రతి ఒక్కరూ తలెత్తుకుని తిరిగేలా చేయగలగాలి. కులమతాలు, ప్రాంతీయ భేదాలు, మతభేదాలు లేని సమగ్ర భారత్ నిర్మాణం కోసం కృషి జరగాలి. మతప్రాతిపదికన దేశాన్ని విభజించిన తరవాత కూడా ఇంకా మైనార్టీలు అంటూ దువ్వే ప్రయత్నాలు సరికాదు. హిందువులను అణచివేసిన దురగాతాల నుంచి బయటపడాలి. ప్రజలంతా సమానమన్న భావనను వ్యాప్తి చేయాలి. అందుకు అవసరమైన పాలనా సంస్కరణలు రావాలి. అప్పుడు ఎన్నిపేర్లు మార్చినా అభ్యంతరం ఉండదు. అయితే వలసవాదానికి ప్రతీకగా ఉన్న అనేక పేర్లను మార్చాల్సిందే. ఇందులో అభ్యంతరం కూడా ఉండరాదు. అది ప్రజలకు తక్షణ ఉపయోగమా కాదా అన్నదే ముఖ్యం. అందుకే చరిత్రతో సహా భారత్ ఆవిష్కరణ జరగాలి.

జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మల్లికార్జున స్వామి వారి కళ్యాణం జరిగే తోటబావి ప్రాంతంలో కళ్యాణ మండపం డెకరేషన్, వీఐపి సిట్టింగ్, సామాన్య భక్తులకు కుర్చీలు, మీడియా గ్యాలరీ ఏర్పాట్లు చుట్టూ బారి కేడ్లు ఏర్పాట్లను పరిశీలిస్తూ అన్ని అరేంజ్మెంట్ లు కళ్యాణం వైభవంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు ఈ రోజు పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. కళ్యాణ మండప ప్రాంతంలో భక్తులకు తాగునీటి వసతి కల్పించాలని, నిరంతర విద్యుత్ సరఫరా, మైక్ సిస్టమ్ అన్ని ఒకసారి చెక్ చేసుకోవాలి. స్వామి వారి కళ్యాణం కావున ఎక్కువ మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున తోపులాటలు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.



కళ్యాణ మండపం చుట్టూ, ఆలయ పరిసర ప్రాంతాలు, భక్తులు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో పారిశుధ్య కార్మికులు ఎల్లపుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. అలాగే తాగునీటివసతి మిషన్ భగీరథ, బయట మరుగుదొడ్ల పరిశుభ్రంగా పాటించాలని తెలిపారు. గ్రామపంచాయతీ



కార్మికులు, ఆలయ కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు అందరూ సమన్వయంతో ఆలయ పరిసర ప్రాంతాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేవిధంగా చూసుకోవాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. అనంతరం 50 పడకల అతిథి గృహ సముదాయ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అతిథి గృహ పనులు ఆశించిన స్థాయిలో వేగంగా చేయట్లేదని అసహనం వ్యక్తం చేశారు. ఎలక్ట్రిసిటీ కనెక్షన్, మిషన్ భగీరథ పైప్ లైన్ తో వాటర్ సప్లై, పెయింటింగ్, డోర్స్, విండోస్ అమర్చడం వివిధ పనులు మొత్తం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అందరి అధికారుల సమన్వయంతో అతిథి గృహ సముదాయం పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

# అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

**మూడో ఫేజ్ ఎన్నికలు ముగిసే వరకూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుంది**

**ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల, యదార్థవాది విలేకరి, డిసెంబర్ 13** : గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అర్హులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. బోయినపల్లి, ఇల్లంతకుంట, తంగళ్ళపల్లి మండలాల్లో రెండో ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా ఇల్లంతకుంట జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని శనివారం ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడారు. బోయినపల్లి, ఇల్లంతకుంట, తంగళ్ళపల్లి





మండలాల్లో ఈ నెల 14 వ తేదీన ఆదివారం 77 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ స్థానాలకు, 530 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించ నున్నారని వివరించారు. మూడు మండలాల్లో కలిపి మొత్తం ప్రిసైడింగ్ అధికారులు 910, ఓపీఓలు 1093 మంది విధులు నిర్వర్తించనున్నారని తెలిపారు. ఎస్ ఈ సీ నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇంక ఇతర సామగ్రి సరిచూసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాల్లోనే ఎన్నికల సామగ్రి తరలించాలని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్తున్న అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. ఓటర్లు అందరూ తమ ఓటు హక్కు వినియోగించు కునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మూడో ఫేజ్ ఎన్నికలు ముగిసే వరకూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు. పరిశీలనలో ఏఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, నోడల్ అధికారి భారతి, తహసీల్దార్ ఫరూఖ్, ఎంపీడీఓ శశికళ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు జి. రమేష్**

**జగిత్యాల, యదార్థవాది విలేకరి, డిసెంబర్ 13** : ఆదివారం జరిగే రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు జి. రమేష్ తెలిపారు. శనివారం రోజున జగిత్యాల అర్బన్ మండలంలో ఆదివారం జరగనున్న రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పర్యటించి ఎలక్షన్ మెటీరియల్ పంపిణీని పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ కేంద్రాలను సందర్శించి, పోలింగ్ అధికారులకు ఇచ్చిన మెటీరియల్ ని చెక్ చేశారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పా ట్లను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సామాగ్రిని, బ్యాలెట్ పేపర్లను, పోలింగ్ బాక్సులను పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారిగా వేరు చేసి సిద్ధంగా ఉంచాల న్నారు. బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం సుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు



కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కల్పించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ ప్రదేశాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ పర్యటనలో జిల్లా నోడల్ అధికారులు పి. సరేష్, ఎమ్మార్వో, ఎంపిడివో, ఎస్సై, ఎంపివో, జోనల్ ఆఫీసర్లు సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# రెండవ దఫా ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**మానకొండూర్, తిమ్మాపూర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన**

**కరీంనగర్, యదార్థవాది విలేకరి, డిసెంబర్ 13** : రెండవ విడతలో నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు-2025లో భాగంగా కరీంనగర్ జిల్లాలో 14న రెండవ విడత పోలింగ్ జరగనున్న నేపథ్యంలో తిమ్మాపూర్ మండలం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేశారు. అదేవిధంగా మానకొండూర్ మండలానికి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు



ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు జిల్లాకేంద్రానికి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు.



యూడీఎఫ్ 19, స్వతంత్ర అభ్యర్థులు రెండు స్థానాలు గెలుచుకున్నారు. ఇది ఓ రకంగా చరిత్ర సృష్టించిన విజయంగా భావించాలి. 2020లో జరిగిన ఇదే ఎన్నికల్లో.. ఎల్‌డీఎఫ్ 52 వార్డుల్లో విజయం సాధించింది. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే33 స్థానాల్లో, యూడీఎఫ్ 10 చోట్ల గెలుపొందాయి. అయితే.. 2026లో కేరళలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. తాజాగా జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఆధిక్యం సాధించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సుమారు నాలుగు దశాబ్దాల అనంతరం.. కమ్యూనిస్టు కంచుకోటలో కాషాయ జెండా ఎగరడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా విజయం సాధించడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపుగా అభివర్ణించారు. క్షేత్రస్థాయిలో తమ కార్యకర్తలు చేసిన కృషి వల్లే దాదాపు 45 ఏళ్లుగా ఈ స్థానంలో అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్‌ను ఓడించ గలిగినట్లు పేర్కొన్నారు. ఈ విజయం కోసం శ్రమించిన భాజపా కార్యకర్తలను అభినందించారు. కేరళ అభివృద్ధి భాజపాతో మాత్రమే సాధ్యమని ప్రజలు నమ్మడం వల్లే తమ పార్టీ విజయం సాధించిందన్నారు. తిరువనంతపురం అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి భాజపా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఇది తొలి అడుగు మాత్రమేనని కూడా



వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ అక్కడి ప్రజలకు ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు అని ఆయన అభిప్రాయపడ్డారు. తిరువనంతపురం ప్రజలకు ధన్యవాదాలు! నగర కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ-ఎన్డీఏకు ఆధిక్యం లభించడం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు.

కార్యకర్తలే మనకు బలం' అని మోదీ పేర్కొన్నారు. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన భాజపా నేతలకు కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఫలితాలు నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమన్నారు. 45 ఏళ్లుగా అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్ చేస్తున్న అక్రమాలను చాలాసార్లు ప్రశ్నించానని..వారి పాలన నుంచి బయటపడాలని ప్రజలు కూడా కోరుకుంటున్నట్లు ఈ ఫలితాలతో తేలిందన్నారు.





వీసే, రాజా కృష్ణమూర్తి ఈ తీర్మానం చేశారు. అధ్యక్షుడు ట్రంప్ తన అత్యవసర అధికారాలను వినియోగించి భారత్‌తో పాటు బ్రెజిల్ దేశాలపై విధించిన అదనపు సుంకాలను ఎత్తివేయాలని చట్టసభ ప్రతినిధులు తమ తీర్మానంలో కోరారు. భారత్‌పై అదనంగా 25 శాతం సుంకాన్ని విధించారని, దాన్ని ఎత్తివేయాలని కోరుతూ చట్టసభప్రతినిధులు తమ తీర్మానంలో డిమాండ్ చేశారు. సాంస్కృతికపరంగా, ఆర్థికంగా, వ్యూహాత్మకంగా భారత ముఖ్యమైన భాగస్వామి అని, అక్రమంగా టారీఫ్‌లు విధించడం అంటే నార్త్ టెక్సాస్ ప్రజలపై భారం మోపడమే అని కాంగ్రెస్ నేత మార్క్ వీసే అన్నారు. టారిఫ్‌ల వల్ల సరఫరా క్రమం దెబ్బతింటుందని,అమెరికా వర్కర్లకు హాని కలుగుతుందని, వినియోగదారుల ఖర్చులు పెరుగుతాయని ప్రతినిధి కృష్ణమూర్తి తెలిపారు.

# తిరువనంతపురం తీర్పును గౌరవించాల్సిందే

మొదటి పేజీ తరువాయి



తన సుదీర్ఘ పోస్టులో కాంగ్రెస్ సారథ్యంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ ను సైతం ఆయన ప్రశంసించారు. కేరళ అభివృద్ధికి యూడీఎఫ్ కట్టుబడి ఉందని అన్నారు. 'కేరళ స్థానిక సంస్థల ఎన్నికల్లో అద్భుతమైన ఫలితాలు వచ్చిన రోజు ఇది. తీర్పు చాలా స్పష్టంగా ఉంది. ప్రజాస్వామ్య స్ఫూర్తి తొణికిసలాడుతోందని శశిథరూర్ సంతోషం వ్యక్తం చేశారు. తిరువనంతపురంలో చారిత్రక పనితీరును బీజేపీ ప్రదర్శించిందని, సిటీ కార్పొరేషన్‌ను గెలుచుకున్నందుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. 45 ఏళ్ల లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ అవకతవకల పాలనకు వ్యతిరేకంగా మార్పు కోరుతూ తాను ప్రచారం సాగించానని, అయితే ఇదే తరహాలో మార్పు కోరుతున్న మరో పార్టీకి అంతిమంగా ఓటర్లు తీర్పునిచ్చారని చెప్పారు. స్థానిక సంస్థలకు రెండు దశల్లో జరిగిన ఎన్నికల్లో ఎక్కువ వార్డులను కైవసం చేసుకున్న యూడీఎఫ్‌ను సైతం ఆయన అభినందించారు. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో తాజా ఫలితాల ద్వారా ప్రజలు శక్తివంతమైన సంకేతాలనిచ్చారని అభివర్ణించారు. కష్టపడి పనిచేయడం, స్పష్టమైన ప్రభుత్వ వ్యతిరేకత కారణంగా 2020 కంటే మంచి ఫలితాలను సాధించామన్నారు. కేరళ అభివృద్ధికి పునరకింతమై పనిచేస్తామని, సుపరిపాలనకు కట్టుబడి మునుముందుకు దూసుకు వెళ్తామని అన్నారు. కాగా, కేరళ రాష్ట్ర ఎన్నికల కమిషన్ శనివారం సాయంత్రం వరకూ వెలువరించిన ఫలితాల ప్రకారం, ఎల్డీఎఫ్ అధీనంలోని కొల్లాం, త్రిసూరి, కొచ్చిలో యూడీఎఫ్ గెలుపు ఖాయమైంది. అయితే తిరువనంతపురంలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే చారిత్రక విజయాన్ని సాధించింది. 101 వార్డుల్లో 50 వార్డులు సొంతం చేసుకుంది. అధికార ఎల్‌డీఎఫ్ 29 వార్డులు, యూడీఎఫ్ 19 వార్డులు గెలుచుకోగా, రెండు వార్డులను ఇండిపెండెంట్లు గెలుచుకున్నారు. 45 ఏళ్ల తర్వాత కామ్రేడ్ల కంచుకోటను బీజేపీ కైవసం చేసుకోవడంపై ఆ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకొంటున్నాయి.

# ఈవెంట్ మేనేజర్‌లా రేవంత్ వ్యవహారం

మొదటి పేజీ తరువాయి



సింగరేణిలో క్వార్టర్లు బాగు చేయడానికి, సిబ్బందికి జీతాలు ఇవ్వడానికి డబ్బులు లేవు. కానీ సింగరేణి డబ్బులు రూ.100 కోట్లు పెట్టి ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడుతున్నారు. పేదల ఇళ్లను కూలుస్తున్న హైడ్రా.. పెద్దల కబ్జాను పట్టించుకోవడం లేదు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత చేసిన ఆరోపణలపై ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గుర్తులు ఉండవు. ఈ ఎన్నికలంటేనే అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ 50 శాతం కూడా గెలవలేదు. గెలిచిన వారిని తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తోంది. ప్రజలకు ఆ పార్టీ పట్ల ఎంత విముఖత ఉందో దీన్ని బట్టి అర్థం చేసుకోవాలని ఈటల రాజేందర్ అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పీఆర్వో సోషల్ మీడియాలో పెట్టిన పోస్టుపై ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను బీజేపీ ఎంపీనని... తాను కూడా కొన్ని పోస్టులను చూశానని ప్రస్తావించారు. అవగాహన లేకుండా కొంతమంది తనపై కుట్ర పూరితంగా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. అయితే వాటిని తాను పట్టించుకోనని స్పష్టం చేశారు. అవగాహన ఉన్నవారు అలా పోస్టులు పెడతారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తాను ఏ పార్టీలో ఉండాలో ప్రజలు తేల్చుకుంటారని చెప్పుకొచ్చారు. ఈ అంశాలను బీజేపీ హై కమాండ్ తేలుస్తుందని.. సమయమే ఇది డిసైడ్ చేస్తుందని వ్యాఖ్యానించారు. తనపై ఎవరు ఏమి చేస్తున్నారు.. ఎవరేం చెబుతున్నారో ప్రజలకు అర్థమవుతోందని తెలిపారు. సందర్భం వచ్చినప్పుడు అన్ని విషయాలు చెబుతానని అన్నారు. రెండు, మూడో విడత పంచాయతీ ఎన్నికలు పూర్తి అయ్యాక ఇటీవల జరిగిన పరిణామాలన్నీ తాను చెబుతానని ఈటల రాజేందర్ పేర్కొన్నారు

# అమరావతిలో భూమిలేని నిరుపేదలకు పెన్షన్లు

**అమరావతి,యదార్థవాది విలేకరి, డిసెంబర్ 13 :** రాజధాని అమరావతిలో భూమిలేని పేదలకు పింఛన్లు ఇవ్వటానికి సీఆర్‌డీఏ చర్యలు చేపట్టింది. త్రిసభ్య కమిటీ సమావేశంలో 4,929 మంది పింఛన్ల పునరుద్ధరణపై కీలక నిర్ణయం తీసుకున్నారు. త్రిసభ్య కమిటీ నిర్ణయం మేరకు అర్హులైన వారికి నెలకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వటానికి సీఆర్డీఏ ఏర్పాట్లు చేస్తోంది. రాజధానికి భూసమీకరణ జరిగిన సమయంలో భూమిలేని పేదలకు ఉపాధికి ఇబ్బంది లేకుండా పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అప్పట్లో 4,929 మంది పేదలు పెన్షన్లు తీసుకునేవారు.వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజధాని పనులు నిలిపివేయటంతో పాటు.. పేదలకు పెన్షన్లు రద్దు చేసింది. ఇప్పుడు వారందరికీ పునరుద్ధరించేందుకు సీఆర్డీఏ దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. గ్రామాల్లోని సీఆర్‌డీఏ కార్యాలయాల్లో పెన్షన్ దరఖాస్తులు ఇవ్వాలని కమిషనర్ కన్నబాబు ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామసభల సమయంలోనూ అర్జీలు సమర్పించవచ్చన్నారు. భూమి లేని పేదలకు న్యాయం చేస్తామని కమిషనర్ కన్నబాబు తెలిపారు.

# కోల్‌కతాలో 70 అడుగుల మెస్సీ విగ్రహం



మొదటి పేజీ తరువాయి

మెస్సిని చూడటానికి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఇదే సందర్భంలో కోల్‌కతాలో 70 అడుగుల మెస్సి విగ్రహావిష్కరణ జరిగింది. ఉదయం లేక్‌టౌన్‌లో తన 70 అడుగుల విగ్రహాన్ని బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్‌తో కలిసి మెస్సి వర్చువల్‌గా ఆవిష్కరించాడు. భద్రతా కారణాల రీత్యా అతడు అక్కడికి వెళ్లలేక పోయాడు. తన 70 అడుగుల భారీ విగ్రహంపై మెస్సీ ఎంతో సంతోషం వ్యక్తం చేసినట్లు పశ్చిమ బెంగాల్ మంత్రి, శ్రీభూమి స్పోర్టింగ్ క్లబ్ అధ్యక్షుడు సుజిత్ బోస్ తెలిపారు. ఈ 70 అడుగుల విగ్రహం ఫుట్‌బాల్ అభిమానులను ఆకట్టుకుంటోంది. ఫిఫా వరల్డ్‌కప్ ట్రోఫీని చేతబట్టుకున్న మెస్సీ రూపంలో ఈ విగ్రహాన్ని రూపొందించారు. 2022 ప్రపంచకప్ విజయానికి ఇది ప్రతీకగా నిలుస్తోంది. మేం మెస్సి మేనేజర్‌తో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నాం. ఈ విగ్రహ నిర్మాణానికి మెస్సి యాజమాన్యం ముందు అనుమతి ఇచ్చింది. ఈ విగ్రహంపై మెస్సి ఎంతో సంతృప్తిగా ఉన్నాడు.



ఎంతో సంతోషం వ్యక్తం చేశాడు. 70 అడుగుల ఎత్తుతో ఇంత భారీ మెస్సీ విగ్రహం ప్రపంచంలో మరెక్కడా లేదు. ఈ నిర్మాణాన్ని కేవలం 40 రోజుల్లో పూర్తి చేశాం. కోల్‌కతాకు మెస్సీ వస్తుండటంతో అభిమానుల్లో అపూర్వమైన ఉత్సాహం నెలకొంది' మంత్రి సుజిత్ బోస్ అన్నారు.

## మ్యాచ్ ఆడకుండానే వెనుదిరిగిన మెస్సీ

### కోల్‌కతాలో అభిమానుల ఆగ్రహం

### క్షమాపణలు చెప్పిన సిఎం మమతా బెనర్జీ

కోల్‌కతా,యదార్థవాది విలేకరి, డిసెంబర్ 13 : ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సి భారత పర్యటన మొదలయ్యింది. మూడు రోజుల పాటు ఆయన ఇండియాలో పర్యటించనున్నారు. శనివారం కోల్‌కతాతో పాటు హైదరాబాద్‌లో ఆయన పర్యటించారు. ఈ ఉదయం కోల్‌కతాలో ఏర్పాటు చేసిన తన విగ్రహాన్ని వర్చువల్‌గా ఆవిష్కరించారు. అనంతరం సాల్ట్ లేక్ స్టేడియానికి ఆయన వెళ్లారు. కేవలం 10 నిమిషాలు మాత్రమే ఆయన అక్కడ ఉన్నారు. ఆ వెంటనే అక్కడినుంచి వెళ్లిపోయారు. ఆయనను చూడ్డానికి వచ్చిన ఫ్యాన్స్ తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. మ్యాచ్ ఆడతానని చెప్పి ఆడకుండా వెళ్లిపోయాడని ఫ్యాన్స్ తీవ్ర స్థాయిలో రెచ్చిపోయారు. ఆగ్రహం వ్యక్తం చేస్తూ స్టేడియంలో కుర్చీలు విరగ్గొట్టారు. విరగ్గొట్టిన కుర్చీలను సాల్ట్ లేక్ స్టేడియంలోని ట్రాక్‌పై పడేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక, ఈ సంఘటనపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. మెస్సికి క్షమాపణ చెప్పారు. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'సాల్ట్ లేక్ స్టేడియంలో నిర్వాహణ లోపం గురించి తెలిసి షాక్‌కు గురయ్యాను. బాధ కూడా వేసింది. నేను స్టేడియానికి వస్తూ ఉన్నాను. లియోనల్ మెస్సి, స్పోర్ట్స్ లవర్స్, మెస్సి ఫ్యాన్స్‌కు క్షమాపణ చెబుతున్నాను. సంఘటనపై నేను ఎంక్వైరీ కమిటీ వేస్తున్నాను. కమిటీ ఈ సంఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తుంది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకుంటాము. మరో సారి స్పోర్ట్స్ లవర్స్‌కు నా హృదయ పూర్వక క్షమాపణలు చెబుతున్నాను' అని ఆమె అన్నారు. కాగా, మరికాసేపట్లో మెస్సి హైదరాబాద్ బయలుదేరుతారు. రాత్రి ఏడు గంటల సమయంలో ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో పాల్గొంటారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మెస్సితో ఫుల్‌బాల్ ఆడనున్నారు.

# హాస్టల్ విద్యార్థులకు పట్టెడన్నం పెట్టలేరా?

మొదటి పేజీ తరువాయి

**హైదరాబాద్, యదార్థవాది విలేకరి, డిసెంబర్ 13 :** రేవంత్ రెడ్డి పిల్లల పాలిట 'పాయిజన్ 2047'గా మారాడని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. పేద పిల్లల మీద ముఖ్యమంత్రి పగబట్టాడు. రెండేండ్లలో 116 మంది పిల్లలను పొట్టన పెట్టుకున్నాడని చెప్పారు. ఇంతమంది విద్యార్థులు చనిపోతున్నా రేవంత్ రెడ్డికి కనీసం చీమకుట్టినట్లయినా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ రెండేండ్ల పాలనలో స్కూలు విద్యార్థులకు కనీసం పట్టెడన్నం పెట్టలేక పోతున్నావని మండిపడ్డారు. విద్యాశాఖమంత్రిగా, ముఖ్యమంత్రిగా రేవంత్ అట్టర్ ప్లాప్ అయ్యాడని దుయ్యబట్టారు. ఫుడ్ పాయిజన్ బారిన పడి హైదరాబాద్ కింగ్ కోఠి దవాఖానలో చికిత్స పొందుతున్న బాగ్ లింగంపల్లి మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్ కలిసి హరీశ్ రావు పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతిరోజూ ఏదో ఒక గురుకుల పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కలుషిత ఆహారం తిని హాస్పిటల్ పాలవుతున్నారు. మొన్న షామీర్‌పేట బీసీ గురుకుల పాఠశాలలో అన్నంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు ఏకంగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లే పరిస్థితి వచ్చింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విద్యార్థులే ఫిర్యాదు చేశారు. నిన్న మాదాపూర్‌లోని చందునాయక్ తండాలో మధ్యాహ్న భోజనం వికటించి 43 మంది పిల్లలు దవాఖానలో చేరారు. ఇప్పుడు ముషీరాబాద్ నియోజకవర్గంలో బాగ్ లింగంపల్లి మైనార్టీ గురుకులంలో కలుషిత ఆహారం తిని 90 మంది ఆసుపత్రి పాలయ్యారు. రేవంత్ రెడ్డి విజన్ 2047 అని డబ్బా కొట్టుకుంటున్నాడు. ఇది విజన్ 2047 కాదు.. విద్యార్థుల పాలిట పాయిజన్ 2047గా మారింది. రేవంత్ రెడ్డి పిల్లల పాలిట పాయిజన్ 2047గా మారిండు. నీకు నిజాయితీ ఉంటే గురుకులాల్లోని పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టు. ఆసుపత్రిలో చేరిన విద్యార్థులు తిరిగి మళ్లీ హాస్టల్‌కి వెళ్ళము అని భయపడి చెబుతున్నారు.



ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. కేసీఆర్ హయాంలో సన్నబియ్యంతో మంచి నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందేది. ఇప్పుడు దొడ్డు బియ్యం పెడుతున్నారు, అన్నం ఉడకడం లేదు, సరైన భోజనం పెట్టట్లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫుట్‌బాల్ ఆడడంలో ముఖ్యమంత్రి బిజీగా ఉంటాడు. మెస్సితో ఫుట్‌బాల్ ఆడటానికి మేస్త్రి కోట్లు ఖర్చు చేస్తున్నాడు. ఈరోజు రాష్ట్రంలో దాదాపు 300 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటే రాహుల్ గాంధీ రాడు. 160 మంది ఆటో డ్రైవర్లు చనిపోతే రాడు. 116 మంది విద్యార్థులు చనిపోతే రాడు. 42 శాతం రిజర్వేషన్ కోసం బీసీలు పోరాటం చేస్తున్నా రాడు. రాష్ట్రంలో ఎన్ని సమస్యలు ఉన్నా ముఖం చాటేసి, ఈరోజు ఫుట్‌బాల్ మ్యాచ్ చూడటానికి వస్తున్నాడు. రాహుల్ గాంధీ ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు వచ్చి రేవంత్ రెడ్డి ఆడే ఫుట్‌బాల్ మ్యాచ్ చూసి పరవశిస్తాడంట. కలుషిత ఆహారంతో కడుపునొప్పి భరించలేక ఏడుస్తున్న విద్యార్థుల కన్నీళ్లు చూడు రాహుల్ గాంధీ అని హరీష్ ఎద్దేవా చేశారు. విద్యార్థులకు పాడైన భోజనం పెట్టి వారి ప్రాణాలతో చెలగాటమాడుతారా? అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ మండిపడ్డారు. బాగ్‌లింగంపల్లి మైనారిటీ గురుకులంలో ఫుడ్ పాయిజన్ ఘటనపై ఆయన స్పందిస్తూ విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత విషయంలో నిర్లక్ష్యం తగదని సూచించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించే లక్ష్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి సకల వసతులు కల్పించిందని గుర్తుచేశారు. 2016లో బాగ్‌లింగంపల్లి మైనార్టీ గురుకులాన్ని ఏర్పాటు చేయగా బీఆర్ఎస్ పాలనలో ఏనాడూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకోలేదని పేర్కొన్నారు. నాడు విద్యార్థులకు నాణ్యమైన విద్య, మంచి ఆహారం అందించామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను, విద్యార్థులను పట్టించుకోకపోవడం వల్లనే ఇలాంటి ఘటనలు నిత్యం జరుగుతున్నాయని మండిపడ్డారు.

రన్నరప్ జట్లకు కప్‌లు అందించారు. కాగా, గోట్ ఇండియా టూర్ 2025లో భాగంగా శనివారం మెస్సీ హైదరాబాద్‌కు వచ్చారు. కోల్‌కతా నుంచి ప్రత్యేక విమానంలో శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న మెస్సీ భారీ బందోబస్తు నడుమ విమానాశ్రయం నుంచి నేరుగా ఫలక్ నుమా ప్యాలెస్‌కు వెళ్లారు. ఫలక్ నుమా ప్యాలెస్?లో మెస్సీకి సీఎం రేవంత్ రెడ్డి గ్రాండ్ వెల్కమ్ చెప్పారు. ఆ తర్వాత ఫలక్ నుమా ప్యాలెస్‌లో నిర్వహించిన ప్రత్యేక మీట్-అండ్-గ్రీట్ కార్యక్రమంలో మెస్సీ, సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. మెస్సీ మ్యాచ్ చూసేందుకు హైదరాబాద్ వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా మీట్ అండ్ గ్రీట్‌లో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మెస్సీని

షూటౌట్‌లో కూడా గోల్ కొట్టారు. పెనాల్టీ షూటౌట్‌లో మెస్సీ కూడా రెండు గోల్స్ కొట్టి అలరించారు. మ్యాచ్ ముగిశాక గ్రౌండ్ లోకి దిగిన మెస్సీ సీఎం రేవంత్ తో పాటు ఆటగాళ్లతో సరదాగా కాసేపు ఆట ఆడారు. సీఎం రేవంత్ తన మనువడిని గ్రౌండ్‌లోకి తీసుకొచ్చి మెస్సీకి పరిచయం చేశారు. రేవంత్ మనువడితో మెస్సీ కాసేపు ఫుట్‌బాల్ ఆడారు. అనంతరం తన మనువడితో కలిసి సీఎం రేవంత్ మెస్సీతో ఫొటో దిగారు. మెస్సీ మ్యాచ్ చూసేందుకు హైదరాబాద్ వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. మ్యాచ్ అనంతరం అతడితో కలిసి ఫొటో దిగారు. ఇక, తన కోసం వచ్చిన ప్రేక్షకులకు స్టేడియం చుట్టూ తిరుగుతూ మెస్సీ అభివాదం చేశారు. దీంతో ఉప్పల్ స్టేడియం మొత్తం మెస్సీ



నామస్మరణతో మారుమోగిపోయింది. మొత్తానికి మెస్సీ హైదరాబాద్ పర్యటన విజయవంతంగా ముగిసింది.






హైదరాబాద్, యదార్థవాది విలేకరి, డిసెంబర్ 13 : హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో గురువారం రాత్రి పాడైపోయిన పెరుగును ఆహారంలో ఇవ్వడంతో 22 మంది చిన్నారులు వాంతులు, విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అలాగే మాదాపూర్ పరిధిలోని చంద్రానాయక్ తండా ప్రాథమిక పాఠశాలలో కలుషితమైన పాయసం తిని 44 మంది విద్యార్థులు దవాఖాన పాలయ్యారు. అన్ని వసతులూ అందుబాటులో ఉండాల్సిన మహానగరంలోనే ఒకేరోజు 66 మంది విద్యార్థులు కలుషితాహారం బారినపడ్డారు. విద్యార్థులకు కింగ్‌కోఠి, నిలోఫర్, కొండాపూర్ దవాఖానలు, రెయిన్‌బో హాస్పిటల్‌లో చికిత్స అందిస్తున్నారు. బాగ్‌లింగంపల్లి మైనారిటీ గురుకులంలో 337 మంది విద్యార్థినులు చదువుతున్నారు. గురువారం రాత్రి భోజనం తిన్నతర్వాత తీవ్రమైన కడుపునొప్పి, వాంతులు, విరేచనాలతో విద్యార్థులు అవస్థలు పడ్డారు. వారిని అంబులెన్స్‌లో కింగ్‌కోఠి, నిలోఫర్ దవాఖానలకు తరలించారు. పాడైన పెరుగు తినడం వల్లే అస్వస్థతకు గురైనట్టు విద్యార్థినులు తెలిపారు. ఘటన గురించి తెలిసి తల్లిదండ్రులు గురుకుల పాఠశాల వద్దకు, దవాఖానల వద్దకు చేరుకొని ఆందోళన వ్యక్తంచేశారు. చంద్రానాయక్ తండా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం కలుషితం కావడంతో 44 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. శుక్రవారం మధ్యాహ్న భోజనం తిన్న తనవాత 44 మంది అస్వస్థతకు గురయ్యారు. ఉపాధ్యాయులు అంబులెన్స్ ద్వారా 38 మందిని కొండాపూర్ ఏరియా దవాఖానకు తరలించారు. ఆరుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో నానక్‌రాంగూడలోని రెయిన్‌బో దవాఖానకు తరలించి చికిత్స అందించారు. మధ్యాహ్న భోజనంలో పాడైన పాయసం తినడం వల్లనే అస్వస్థతకు గురైనట్టు తెలుస్తున్నది. 44 మందికి విద్యార్థులు అస్వస్థతకు గురైనా ఉపాధ్యాయులు తమకు సమాచారం ఇవ్వలేదని తల్లిదండ్రులు చెప్తున్నారు. సాయంత్రమైనా తమ పిల్లలు ఇంటికి రాకపోవడంతో 5 గంటలకు తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్లి ఆరా తీశారు. అప్పుడు ఫుడ్ పాయిజన్ అయిందని, దవాఖానకు తరలించినట్లు తెలిపారని వాపోయారు. తమ పిల్లలు అస్వస్థతకు గురైనా సమాచారం ఇవ్వకపోవడంతో ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తంచేశారు.

# నేడు రెండో విడత పల్లె తీర్పు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,యదార్థవాది విలేకరి, డిసెంబర్ 13 : తెలంగాణలో రెండో దశ పంచాయతీ ఎన్నికలు ఆదివారం జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సామగ్రిని అధికారులు పరిశీలించుకున్నారు. అలానే ఓటు హక్కును వినియోగించుకొనేందుకు పట్టణాల్లో ఉంటున్న ప్రజలు తమ స్వగ్రామాలకు బయలుదేరారు. దీంతో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ నెలకొంది. ఏకగ్రీవాలు కాకుండా రెండో దశలో 3,911 పంచాయతీలకు సర్పంచులు, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరగనుంది. తెలంగాణ రాష్ట్రంలో రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రం ముగియడంతో, అధికారులు పోలింగ్‌కు సన్నద్ధమయ్యారు. మొత్తం 4,332 గ్రామ పంచాయతీలు, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు రెండో విడతలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ విడతలో ఇప్పటికే 415 సర్పంచ్ స్థానాలు, 8,304 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 3,911 సర్పంచ్ స్థానాలకు 14న ఆదివారం పోలింగ్ జరగనుంది. ఈ స్థానాలకు దాదాపు 28,278 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగనుంది. అనంతరం 2 గంటల నుంచి కౌంట్ పక్రియ ప్రారంభం కానుంది. ఇదిలా ఉండగా, ఇటీవల ముగిసిన తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారాయి. మొత్తం 3,834 సర్పంచ్, 27,600కు పైగా వార్డులకు జరిగిన తొలి విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభమైన కౌంటింగ్‌లో అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు అద్భుతమైన సత్తా చాటారు. తొలి విడతలో



మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు ఏకంగా 2,872 స్థానాల్లో విజయం సాధించారు. పల్లెపోరును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నామని ప్రకటించినా, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మద్దతుదారులు కేవలం 1,160 స్థానాల్లో మాత్రమే గెలుపొందారు. బీజేపీ మద్దతుదారులు దారుణంగా కేవలం 195 స్థానాలకే పరిమితమయ్యారు. 460 మంది స్వతంత్ర అభ్యర్థులు కూడా విజయం సాధించారు. తొలి విడత ఎన్నికల సందర్భంగా, కౌంటింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు విజయోత్సవ ర్యాలీలకు అనుమతి ఇవ్వలేదు. ఇప్పుడు, తొలి విడత ఫలితాల జోరుతో రెండో విడత పోలింగ్‌కు అన్ని రాజకీయ పార్టీలు, అధికారులు సన్నద్ధమయ్యారు. ఇక మూడో విడత ఎన్నికలకు పోలింగ్ ఈనెల 17న జరుగనుంది. వికారాబాద్ జిల్లాలో రెండో విడత సర్పంచ్ ఎన్నికలు సాఫీగా జరిగేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ప్రతీక్? జైన్ సూచించారు. ఈ నెల 14న 7 మండలాల్లో పోలింగ్ ఉందన్నారు. 13 ఉదయం డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకుని, సాయంత్రం పోలింగ్ మెటీరియల్ ను తీసుకొని బూత్‌లకు వెళ్లిపోయేలా ఆదేశాలు ఇచ్చారు. గుర్తింపు లేని వ్యక్తులను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించవద్దన్నారు.

## నల్లమల ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దు

### ఎపిపై కేంద్రానికి తెలంగాణ ఫిర్యాదు



హైదరాబాద్,యదార్థవాది విలేకరి, డిసెంబర్ 13 : ఎపి చేపట్టనున్న నల్లమల ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దని తెలంగాణ కేంద్రాన్ని కోరింది. ఈ మేరకు లేఖను రాసింది. కృష్ణా, గోదావరి నీటి కేటాయింపులు, తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు కోరుతూ కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావుకు తెలంగాణ జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదిస్తున్న నల్లమల సాగర్ ప్రాజెక్టు, ఆల్మట్టి డ్యాం కోసం కర్ణాటక చేపడుతున్న భూ సేకరణకు అనుమతులు నిరాకరించాలని కోరారు. గోదావరి నీటిని తరలించేందుకు ఏపీ ప్రభుత్వం కొత్తగా నల్లమల సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి సిద్ధమవుతోందని, ఇది బచావత్ ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా ఉందని లేఖలో పేర్కొన్నారు. గతంలో పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రతిపాదించగా.. ప్రీ ఫీజిబిలిటీ నివేదికను కేంద్ర అటవీ, పర్యావరణశాఖ తిరస్కరించినట్లు గుర్తు చేశారు. ఆ ప్రాజెక్టు స్థానంలో తాజాగా నల్లమల సాగర్ నిర్మాణానికి డీపీఆర్ తయారీ కోసం ఏపీ సర్కారు టెండర్ నోటీసు విడుదల చేసిందని పేర్కొన్నారు. 2026-2031 సంవత్సరాలకు తెలంగాణలోని ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి, నారాయణ్‌పేట్-కొడంగల్ లిఫ్ట్, సీతారామ లిఫ్ట్, పాలమూరు, రంగారెడ్డి లిఫ్ట్, ముక్తేశ్వర్ లిఫ్ట్, మోడికుంట వాగు, చనక-కొరాట ప్రాజెక్టులకు పీఎంకేఎస్‌వై-ఏఐబీపీ కింద నిధులు కేటాయించాలని ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. కృష్ణా ట్రిబ్యునల్-2 విచారణ త్వరగా పూర్తి చేసి.. ఈ ప్రాజెక్టులకు అనుమతులివ్వాలని కోరారు. పాలమూరు -రంగారెడ్డి తొలిదశ, సమ్మక్క-సారక్క ప్రాజెక్టుల డీపీఆర్‌లు ఇప్పటికే కేంద్ర జలసంఘానికి అందించామని తెలిపారు. ఈ రెండు ప్రాజక్టులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి రాసిన లేఖను రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా.. జలశక్తి కార్యదర్శికి అందజేశారు.

# ఉప్పల్ స్టేడియంలో అరుదైన ఘట్టం

### మెస్సీకోసం అభిమానుల రాకతో సందడి

### స్టేడియం చేరుకున్న రాహుల్, రేవంత్ రెడ్డి

హైదరాబాద్,యదార్థవాది విలేకరి, డిసెంబర్ 13 : హైదరాబాద్‌లో ఫుట్‌బాల్ అభిమానులకు మరుపురాని దృశ్యం ఆవిష్కృతమైంది. అంతర్జాతీయ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ తొలిసారి నగరానికి రాగా, ఆయన రాకతో ఉప్పల్ స్టేడియం సందడిగా మారింది. మెస్సీతో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా స్టేడియంకు చేరుకోవడంతో ఉప్పల్ ప్రాంతంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. మెస్సీ గౌరవార్థం, క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించే ఉద్దేశంతో ఉప్పల్ స్టేడియంలో ఒక ప్రత్యేకమైన ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్‌ను ఏర్పాటు చేశారు. ఈ మ్యాచ్‌లో రెండు జట్లు తలపడుతున్నాయి అవే సింగరేణి ఆర్ఆర్ టీమ్, అపర్ణ మెస్సీ టీమ్. సింగరేణి ఆర్ఆర్ టీమ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తుండగా, అపర్ణ టీమ్‌లో ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ భాగమయ్యారు. ప్రస్తుతం జరుగుతున్న ఈ మ్యాచ్‌ను తిలకించడానికి అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అయితే, మ్యాచ్‌లోని అత్యంత ఆసక్తికర ఘట్టం ఏమిటంటే ఇప్పటికే గ్రౌండ్ లోకి సీఎం రేవంత్ రెడ్డి రాగ, మెస్సీ మ్యాచ్ చివరి ఐదు నిమిషాల్లో గ్రౌండ్‌లోకి దిగి తన జట్టు తరపున ఆడనున్నారు. ఈ అరుదైన దృశ్యాన్ని చూసేందుకు



అభిమానులు ఉత్కంఠగా ఎదురుచూస్తూ కూర్చున్నారు. రాజకీయ ప్రముఖులు, ప్రపంచ స్థాయి క్రీడాకారుడు ఒకే వేదికపై ఫుట్‌బాల్ ఆడటం నగర చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచిపోనుంది.

# సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు

### వెల్లడించిన దక్షిణమధ్య రైల్వే



హైదరాబాద్,డిసెంబర్13: సంక్రాంతి పండగ సందర్భంగా ప్రయాణికుల డిమాండ్ మేరకు పలు ప్రత్యేక రైళ్లను నడపడానికి ఏర్పాట్లు చేసినట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 4, 11, 18 తేదీల్లో సికింద్రాబాద్-అనకాపల్లె(07041), జనవరి 5, 12, 19 తేదీల్లోఅనకాపల్లె- సికింద్రాబాద్ (07042) రైలును నడుపనున్నారు. జనవరి 9,16,23 తేదీల్లో (శుక్ర) హైదరాబాద్-గోరక్‌పూర్ (07075), జనవరి 11, 18, 25 తేదీల్లో (ఆది) గోరక్‌పూర్-హైదరాబాద్ (07076) మధ్య ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్టు అధికారులు పేర్కొన్నారు. ఈనెల 21న మచిలీపట్నం- అజ్మీర్ (07274), 28న అజ్మీర్-మచిలీపట్నం(07275) మధ్య ప్రత్యేక రైలును నడపడానికి ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. శబరిమలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం జనవరి నెలలో నాలుగు ప్రత్యేకరైళ్లను నడపనున్నట్లు దక్షిణమధ్యరైల్వే ప్రకటించింది. చర్లపల్లి-కొల్లాం మార్గంలో నడిచే 07135/07136 ప్రత్యేకరైళ్లకు కాచిగూడ, కర్నూలు, డోన్, గుత్తి, కడప, తిరుపతి, కాట్పాడి, ఈరోడ్, త్రిచూర్, ఎర్నాకుళం స్టేషన్లలో హాల్ట్ సౌకర్యం కల్పించారు. 07135 ప్రత్యేకరైలు జనవరి 14, 21తేదీల్లో చర్లపల్లి నుంచి కొల్లాంకు బయల్దేరనుండగా, తిరుగు ప్రయాణంలో 07136 ప్రత్యేకరైలు కొల్లాం నుంచి చర్లపల్లికి బయల్దేరనుందని రైల్వే అధికారులు వెల్లడించారు.

పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల విధులకు నియమించిన అధికారులందరూ తప్పనిసరిగా ఎన్నికల సామాగ్రి పంపిణీ మరియు స్వీకరణ కేంద్రంలో రిపోర్ట్ చెయ్యాలని గైర్హాజరు అయిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బెజ్జంకి, చిన్నకోడూర్ మండలాల్లో ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది అందరికీ లంచ్ ఏర్పాట్లలో సరిగ్గా లేనందున అసహనం వ్యక్తం చేశారు. ఏ ఒక్కరికి కూడా అసౌకర్యం కలగ కుండా ఏర్పాట్లు చెయ్యాలని ఆదేశించారు. స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులు బ్యాలెట్ పేపర్ లు అన్ని చెక్ చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ మెటీరియల్, బ్యాలెట్ బాక్స్, ఇతరత్ర సామాగ్రి అన్నియు సిబ్బంది అన్ని తనికి చేశాకే లంచ్ చేసి జోనల్ అధికారులతో కలిసి మీకు కేటాయించిన గ్రామాలకు వెళ్ళాలని తెలిపారు. గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్ లకు



వెళ్లిన తర్వాత ఫర్నిచర్ మిగతా ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం పోలింగ్ అధికారులు ఉదయం 6 గంటలకు అన్ని సిద్ధం చేసుకుని 7 గంటలకు ఓటింగ్ మొదలవ్వాలని ప్రతి రెండు గంటలకు ఓటింగ్ శాతాన్ని అందివ్వాలని తెలిపారు. మధ్యాహ్నం 1 వరకు ఓటింగ్ కొనసాగాలని 1 తర్వాత కూడా ఓటర్లు లైన్ లో ఉన్నవారికే ఓటు వేయడానికి అనుమతించాలని తెలిపారు. పోలింగ్ సెంటర్ లో అన్ని సదుపాయాలతో పెద్దగా ఉన్న గదిని కౌంటింగ్ సెంటర్ కు ఏర్పాటు చేసుకుని మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రారంభించాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ లో ఏజెంట్, సిబ్బందికి ఎవ్వరికీ కూడా ఫోన్ అనుమతిలేదని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో రాత్రి భోజనం రేపటి అన్ని సదుపాయాలు కల్పించాలని పంచాయతీ సెక్రటరీ లను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రామ్మూర్తి, జెడ్పీ సిఈఓ రమేష్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవ్య, ఆయా మండల ఎంపీడీవోలు, తాసిల్దార్ లో తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి


**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్**



**మెదక్, యదార్థవాది విలేకరి, డిసెంబర్ 13 :** గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శనివారం జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కాలేజ్ గ్రౌండ్ ప్రాంగణంలో 14వ తేదీన జరుగనున్న పోలింగ్ నిర్వహణకు పంపిణీ చేస్తున్న మెటీరియల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రెండో విడత జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు తమ హక్కు వినియోగించుకోవడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వయో వృద్ధులు, దివ్యాంగుల కొరకు వీల్ ఛైర్లు అందుబాటులో ఉంచాలని సంక్షేమ అధికారికి సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో మెటీరియల్ తీసుకున్న పిఓ, ఓపిఓలు మెటీరియల్ జాగ్రత్తగా పరిశీలించాలని, ఏదేని కొరత ఉన్నట్లు గమనిస్తే తక్షణమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. శనివారం సాయంత్రం వరకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని 14వ తేదీన పోలింగ్ నిర్వహణకు ఓటింగ్ కంపార్ట్ మెంట్ వంటి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై మధ్యాహ్నం వంటి గంటకు పూర్తి అవుతుందని, తదుపరి 2 గంటల నుండి లెక్కింపు ప్రారంభించాలన్నారు. లెక్కింపు పూర్తి అయిన తదుపరి సాధారణ పరిశీలకుల అనుమతితో గెలుపొందిన అభ్యర్థులను ప్రకటించాలని స్పష్టం చేశారు. పీ.ఓలు, ఓ.పీ.ఓలు అందరు హాజరయ్యారా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాజరు కానీ సిబ్బంది వివరాలు అందచేయాలని, తదుపరి వారిపై ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం పిఓలు, ఓపిఓలతో మొత్తం మెటీరియల్ తీసుకున్నారా, పరిశీలించారా, అన్ని సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలించి ఏమైనా లోటుపాట్లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ నిర్వహణ, తదుపరి ఓట్లు లెక్కింపులో ఎలాంటి పొరపాటుకు అవకాశం లేకుండా ఎన్నికల సంగం మార్గదర్శకాలు మేరకు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. పోలింగ్ సామాగ్రి తరలింపును రూటు అధికారులు పర్యవేక్షణతో పాటు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు. . ప్రతి ఓటరు నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి భుజంగరావు, తాహసిల్దార్ లక్ష్మణ్ బాబు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

**పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి**



**పెద్దపల్లి, యదార్థవాది విలేకరి, డిసెంబర్ 13 :** రేపు ధర్మారం మండలం లో జరగబోయే రెండవ విడుత గ్రామ పంచాయతీ ఎన్నికల జరగనున్న నేపథ్యం లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో, నిస్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బంది అందరూ, ఎన్నికల కమిషన్ కు లోబడి పని చేయాలని సూచించారు. ఎలక్షన్స్ సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ రోజు, ఎలక్షన్ తర్వాత కౌంటింగ్ పూర్తి అయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజు, పోలింగ్ కేంద్రాల దగ్గర పాటించాల్సిన నియమాలను తెలియజేశారు. పోలీస్ అధికారులు ఎలక్షన్ సమయంలో సమస్యలు సృష్టించే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజు పోలింగ్ ఎవ్వరినీ రానివ్వకూడదని పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల లోపల వారు పోలింగ్ కేంద్రాల కు ఎట్టి పరిస్థితిలో సెల్ ఫోన్లు, ఇంక్ బాటిల్స్, ఇతర వస్తువులు తీసుకురాకుండా జాగ్రత్తగా తనిఖీ చేయాలని అన్నారు. ఏదైనా సమస్య వస్తే వెంటనే సంబంధిత అధికారులు సమాచారం అందించాలని అన్నారు. ఎన్నికల రోజు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మొబైల్ రూట్ లలో ఏదైనా సంఘటన జరిగితే క్షణాలలో రూట్ మొబైల్ టీమ్ లు అక్కడకు చేరుకొని సమస్యను పరిష్కరించగలగాలి తెలియజేశారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశం లో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని 2 టౌన్ సీఐ ప్రసాద్ రావు, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్, ఎస్ ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.



**జగిత్యాల, యదార్థవాది విలేకరి, డిసెంబర్ 13 :** రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను జాగ్రత్తగా నిర్వహించాలని లోకల బాడీస్ అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ తెలిపారు. శనివారం రోజున కొడిమ్యాల మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పర్యటించి ఎన్నికల సామగ్రిని పంపిణీని పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని, రిసెప్షన్ సెంటర్ ను పరిశీలించారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సామాగ్రిని, బ్యాలెట్ పేపర్లను, పోలింగ్ బాక్సులను తరలించడానికి పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన బస్సులను ప్రారంభించారు. బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని సూచించారు. ఈ పర్యటనలో అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ కన్నం హరిణి, ఎమ్మార్వోలు, ఎంపీడీవో లు, ఎం.పి.ఓ.లు, పోలీస్ సిబ్బంది, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత ఎన్నికల నిర్వహణే పోలీస్ లక్ష్యం

**జిల్లా ఎస్పీ శబరీష్**



**మహబూబాబాద్, యదార్థవాది విలేకరి, డిసెంబర్ 13 :** రేపు జిల్లాలో నిర్వహించనున్న రెండవ విడత పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్ష పాతంగా నిర్వహించేందుకు అన్ని రకాల భద్రతా చర్యలను పకడ్బందీగా చేపట్టామని జిల్లా ఎస్పీ డా. శబరీష్ తెలిపారు. రెండవ విడత పంచాయతీ ఎన్నికల కోసం 5 డిఎస్పీలు, 17 సీఐలు, 50 ఎస్.ఐలు మొత్తం 1200 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రతి గ్రామంలో పకడ్బందీ భద్రతా చర్యలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాల మొహరించయని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల బందోబస్తు ఏర్పాట్లలో భాగంగా జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను, సిబ్బందికి ప్రత్యేక దిశానిర్దేశాలు జారీ చేశారు. ప్రతి గ్రామంలో శాంతిభద్రతలు క్షుణ్ణంగా పర్యవేక్షించేలా పోలీస్ బలగాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలను క్రిటికల్, సాధారణ, అత్యంత సున్నిత ప్రాంతాలుగా వర్గీకరించి, పరిస్థితిని బట్టి అదనపు పోలీస్ బలగాలను మోహరించినట్లు వివరించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు తావు ఇవ్వకుండా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజలు, అభ్యర్థులు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య పండుగ అయిన ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది తమ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు.

# 20 డిఫెన్స్ బాటిల్ల మద్యం పట్టివేత




**హైదరాబాద్, యదార్థవాది విలేకరి, డిసెంబర్ 13 :** హైదరాబాద్, సర్వాపూర్ రహదారి లో ఉన్నటువంటి ఇండియన్ ఫ్యామిలీ దాబా అండ్ రెస్టారెంట్ అన్నారం విలేజిలో తనిఖీలు నిర్వహిస్తున్న సందర్భంగా 20 డిఫెన్స్ బాటిల్స్ లభ్యమయ్యాయి. గుమ్మిడాల మండలం సంగారెడ్డి జిల్లా చెందినటువంటి జి. హేమంత్ కుమార్, జి. కేశవ్ కుమార్ లపై కేసు నమోదు చేశారు. నిందితులతో పాటు టూ వీలర్ ను, మద్యం బాటిల్ లను స్వాధీనం చేసుకొని పటాన్చెరు ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు ఏ ఈ ఎస్ శ్రీనివాస రావు తెలిపారు. మద్యాన్ని పట్టుకున్నటువంటి ఏఎస్ బృందాన్ని మెదక్ డిప్యూటీ కమిషనర్ హరికిషన్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి అభినందించారు.

# ఎన్నికలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు: సీపీ గౌష్ ఆలం

## గ్రామ పంచాయతీలు: 113, పోలింగ్ కేంద్రాలు: 1046 ఉన్నాయి

**కరీంనగర్, యదార్థవాది విలేకరి, డిసెంబర్ 13 :** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో డిసెంబర్ 14, 2025న జరగనున్న రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ (సీపీ) శ్రీ గౌస్ ఆలం తెలిపారు. ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం అనంతరం, ఆయన ఎన్నికల బందోబస్తు ప్రణాళిక వివరాలను వెల్లడించారు.

ఎన్నికల వివరాలు: రెండవ విడత మండలాలు (5): కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని చిగురుమామిడి, గన్నేరువరం, తిమ్మాపూర్, మానకొండూరు మరియు శంకరపట్నం మండలాల పరిధి.



**ముఖ్య భద్రతాంశాలు:** సున్నిత/సమస్యాత్మక కేంద్రాలు: గత సంఘటనల ఆధారంగా గుర్తించిన సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించడంతో పాటు, వెబ్ కాస్టింగ్ లేదా మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేస్తున్నారు.

**బలగాల మోహరింపు:** ప్రతి పోలింగ్ స్టేషన్‌లో స్టాటిక్ పోలీసు పార్టీ, మరియు ప్రతి మార్గంలో (రూట్) రూట్ మొబైల్ పార్టీ ఉండేలా ప్రణాళిక రూపొందించారు.

**స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్:** ఎన్నికలు జరిగే ప్రతి మండలానికి ఒక ఏసీపీ స్థాయి అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, వారి అధీనంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌ను కేటాయించారు. ఈ ఫోర్స్‌లో స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు పూర్తి స్థాయి రైట్ గేర్‌తో సిద్ధంగా ఉంటారు.

**నిషేధాజ్ఞలు:** శాంతిభద్రతల పరిరక్షణ కోసం భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (BNSS) లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు. పోలింగ్ కేంద్రం నిబంధనలు: పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల వరకు ప్రచారం, పార్టీ చిహ్నాలు, గుంపుల గుమికూడింపులు పూర్తిగా నిషేధం. పోలింగ్ స్టేషన్‌లో మొబైల్ ఫోన్లు మరియు ప్రచార సామగ్రి అనుమతించబడవని పేర్కొన్నారు.

**పోలీస్ సిబ్బంది కేటాయింపు:** మొదటి విడత ఎన్నికల బందోబస్తు కోసం దాదాపు 852 మంది పోలీసు సిబ్బందిని వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు. ఇందులో 06 ఏసీపీలు, 18 ఇన్స్పెక్టర్లు, 36 ఎస్సైలు, 37 ఏఎస్సై/ హెడ్ కానిస్టేబుల్స్, 450 కానిస్టేబుళ్ళు, 40 స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు, 165 హోంగార్డ్స్ తో 100 మంది బెటాలియన్ స్పెషల్ పోలీసులతో పాటుగా అదనంగా ఈ విడతలో ఎన్.సీ.సీ. సభ్యులను కూడా వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు.



**కమ్యూనికేషన్ & నిఘా:** సమాచారం వేగంగా చేరవేసేందుకు 5 మండలాల్లో అదనంగా రిపీటర్, బేస్ సెట్లను ఏర్పాటు చేసి, వైర్ లెస్ కమ్యూనికేషన్‌ను పూర్తి సంసిద్ధంగా ఉంచారు. పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్సులను రిసీవింగ్ సెంటర్లకు తరలించే ప్రక్రియ కట్టుదిట్టమైన భద్రతల మధ్య, పోలీసుల నిరంతర నిఘాలో జరుగుతుందని సీపీ వివరించారు.

**విజయోత్సవ ర్యాలీలపై నిషేధం:** ఎన్నికల అనంతరం అదేరోజు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అని సీపీ స్పష్టం చేశారు. సీపీ గౌస్ ఆలం ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

అవుతున్నారు. యుక్త వయస్సులో ఉన్నవారికి కూడా ఆర్థరైటిస్ వంటి సమస్యలు వస్తున్నాయి. పోషకాహారం తీసుకోకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని పోషకాహార నిపుణులు, వైద్యులు చెబుతున్నారు. కనుక ఎముకలు ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాలు ఉన్న ఆహారాలను తినాల్సి ఉంటుంది.

**క్యాల్షియం..**

ఎముకల ఆరోగ్యానికి కేవలం క్యాల్షియం మాత్రమే సరిపోతుందని చాలా మంది భావిస్తారు. కానీ దాంతోపాటు విటమిన్ డి కూడా ఉండాల్సిందే. అలాగే ఫాస్ఫరస్, మెగ్నీషియం వంటి మినరల్స్ ఉండే ఆహారాలను తినడం కూడా అవసరమే. ఇవన్నీ ఉండే ఆహారాలను తింటేనే ఎముకలు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ఎముకలు ఆరోగ్యంగా దృఢంగా

### మీ ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉండాలంటే..

# రోజూ వీటిని తినండి

ఉండేందుకు గాను క్యాల్షియం ఎంతో దోహదం చేస్తుంది. ఇది ఎముకల సాంద్రతను పెంచి ఎముకలను దృఢంగా మారేలా చేస్తుంది. ఎముకల నిర్మాణానికి, ఎముకలు త్వరగా అతుక్కోవడానికి సహాయం చేస్తుంది. క్యాల్షియం మనకు పాలు, పెరుగు, చీజ్, పనీర్ వంటి ఆహారాల్లో అధికంగా లభిస్తుంది. అలాగే పాలకూరను తింటున్నా కూడా క్యాల్షియం సమృద్ధిగానే లభిస్తుంది. తోటకూరలో ఉండే విటమిన్ కె ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. కనుక దీన్ని కూడా తరచూ తినాలి.

**విటమిన్ డి..**

బాదంపాలు, సోయా పాలు, తృణ ధాన్యాలు, నారింజ రసం వంటి వాటిని తీసుకుంటున్నా కూడా క్యాల్షియంను అధిక మొత్తంలో పొందవచ్చు. చేపల్లోనూ క్యాల్షియం అధిక మొత్తంలో ఉంటుంది. ఇది ఎముకలను ఆరోగ్యంగా ఉంచేందుకు సహాయం చేస్తుంది. ఇక ఎముకల ఆరోగ్యానికి విటమిన్ డి కూడా ఎంతో అవసరం. శరీరంలో విటమిన్ డి తగిన మొత్తంలో ఉంటేనే మనం తిన్న ఆహారాల్లో ఉండే క్యాల్షియంను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. విటమిన్ డి మనకు చేపల్లో అధికంగా లభిస్తుంది. పాల, నారింజ రసం కూడా తీసుకోవచ్చు. తృణ ధాన్యాలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. కోడిగుడ్డు పచ్చ సొనలో విటమిన్ డి అధిక మొత్తంలో లభిస్తుంది. పుట్ట గొడుగులను తినడం వల్ల కూడా ఈ విటమిన్ ను పొందవచ్చు.

**విటమిన్ కె..**

విటమిన్ కె అధికంగా ఉండే ఆహారాలను తింటున్నా కూడా ఎముకలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. విటమిన్ కె వల్ల ఎముకలు నిర్మాణమవడంతోపాటు ఎముకలకు బలం లభిస్తుంది. విటమిన్ కె మనకు పాలకూర, తోటకూర వంటి ఆకుకూరలతోపాటు బ్రోకలీలోనూ లభిస్తుంది. సోయాబీన్స్ ను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. మెగ్నీషియం అధికంగా ఉండే నట్స్, విత్తనాలు, పప్పు దినుసులను తినడం వల్ల ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. మెగ్నీషియం వల్ల విటమిన్ డిని శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. ఫాస్ఫరస్ కూడా ఎముకల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఇది మాంసం, తృణ ధాన్యాల్లో అధికంగా లభిస్తుంది. ఇలా ఆయా ఆహారాలను తింటుంటే ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి.



రుచిగా ఉంటుంది. కనుక దీన్ని చాలా మంది నేరుగా అలాగే తింటుంటారు కూడా. చక్కెరతో చేసిన వంటకాలను చాలా మంది తినలేరు. అలాంటి వారు బెల్లం వంటకాలను ఎంచుకుంటారు. అయితే బెల్లంతో మనం టీ కూడా తయారు చేసుకోవచ్చు. సాధారణ చక్కెరకు బదులుగా బెల్లం వాడితే అది బెల్లం టీ అవుతుంది. లేదా టీ డికాషన్, పాలు కలపకుండా బెల్లాన్ని కాస్త తీసుకుని నీటిలో వేసి మరిగించి అందులో కాస్త నిమ్మరసం కలిపి కూడా తాగుతారు. ఇలా కూడా బెల్లం టీని సేవిస్తుంటారు. అయితే బెల్లం టీని సేవించడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

**జీర్ణ వ్యవస్థకు..**

బెల్లం టీని సేవిస్తే అందులో ఉండే సమ్మేళనాలు మన జీర్ణాశయంలో పలు ఎంజైమ్‌లను ఉత్తేజితం చేస్తాయి. దీని వల్ల జీర్ణ వ్యవస్థ శుభ్రంగా మారుతుంది. పేగుల్లో ఉండే వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. మలబద్దకం తగ్గుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి ఉండదు. కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. బెల్లంలో ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది రక్తం వృద్ధి చెందేలా చేస్తుంది. దీంతో రక్తహీనత తగ్గుతుంది. హిమోగ్లోబిన్ స్థాయిలు పెరుగుతాయి. శరీర కణాలకు ఆక్సిజన్ సరఫరా మెరుగు పడుతుంది. దీంతో నీరసం, అలసట తగ్గుతాయి. బెల్లంలో అధికంగా ఉండే మెగ్నీషియం, జింక్ వంటి మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. బెల్లం టీని తాగితే ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. దీని వల్ల సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. దగ్గు, జలుబు తగ్గుతాయి. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు.

**లివర్ ఆరోగ్యానికి..**

బెల్లంలో రక్తాన్ని శుద్ధి చేసే గుణాలు ఉన్నాయి. ఇది శరీరాన్ని కూడా అంతర్గతంగా శుభ్రం చేస్తుంది. కనుక బెల్లం టీని సేవిస్తే శరీరంలో ఉండే టాక్సిన్లు బయటకు వెళ్లిపోతాయి. శ్వాసకోశ వ్యవస్థ సైతం శుభ్రపడుతుంది. లివర్ ఆరోగ్యంగా ఉంటుంది. లివర్‌లోని కొవ్వు కరిగిపోతుంది. ఫ్యాటీ లివర్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. బెల్లం టీని తాగితే శరీరానికి శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. శరీరంలో శక్తి స్థాయిలు అధికమవుతాయి. దీంతో నీరసం, అలసట తగ్గుతాయి. శారీరక శ్రమ లేదా వ్యాయామం చేసేవారికి బెల్లం టీ ఎంతగానో మేలు చేస్తుంది. దీన్ని తాగుతుంటే ఎంత పనిచేసినా అసలు నీరసం రాదు. చురుగ్గా ఉంటారు.

**వెచ్చదనం కోసం..**

బెల్లం టీని సేవిస్తుంటే శరీరానికి వెచ్చదనం లభిస్తుంది. చల్లని వాతావరణంలో ఈ టీని తాగితే ఎంతో మేలు చేస్తుంది. ఇది శరీర ఉష్ణోగ్రతను పెంచి నియంత్రణలో ఉండేలా చేస్తుంది. దీని వల్ల చలి ప్రభావం తగ్గుతుంది. అయితే సాధారణంగా మనం వాడే చక్కెర కన్నా బెల్లం ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ దీన్ని మోతాదులోనే తీసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా డయాబెటిస్ ఉన్నవారు, బరువు తగ్గాలని చూస్తున్నవారు డాక్టర్ సలహా మేరకు బెల్లం టీని తాగితే మంచిది.



## కొలెస్ట్రాల్ నుండి డయాబెటిస్ వరకు.. ఖాళీ కడుపుతో ఈ ఆకులు నమిలితే..

మన వంటగదిలో రుచిని పెంచడమే కాకుండా ఆరోగ్య నిధిగా కూడా ఉండే కొన్ని వస్తువులు ఉన్నాయి. వీటిలో ఒకటి కరివేపాకు.. ఈ చిన్న ఆకు కేవలం వంటకు మాత్రమే కాకుండా ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుందని మీకు తెలుసా ? కొలెస్ట్రాల్ నుండి డయాబెటిస్ వరకు ఖాళీ కడుపుతో ఈ ఆకులు నమిలితే సూపర్ బెనిఫిట్స్ ఉంటాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

అయితే, వీటి ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

ఆయుర్వేదంలో, కరివేపాకును అనేక వ్యాధులను నయం చేసే సహజ ఔషధంగా పరిగణిస్తారు. అందువల్ల, ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో దీనిని నమిలితే, కొలెస్ట్రాల్, డయాబెటిస్‌ను నియంత్రించడంలో ఇది చాలా ఉపయోగపడు తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.



**కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది**

కరివేపాకు శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గించి , మంచి కొలెస్ట్రాల్ ను పెంచుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో దీనిని తినడం వల్ల గుండె సిరలు శుభ్రంగా ఉంటాయి. గుండెపోటు ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి.

**చక్కెర స్థాయి సమతుల్యంగా ఉంటుంది**

కరివేపాకు మధుమేహ రోగులకు చాలా మంచిది . ఇందులో ఉండే యాంటీ-డయాబెటిక్ లక్షణాలు రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతా యి . దీన్ని క్రమం తప్పకుండా తినడం వల్ల ఇన్సులిన్ కార్యకలాపాలు మెరుగుపడతాయి. చక్కెర స్థాయి అకస్మాత్తుగా పెరగడం లేదా తగ్గడం అనే సమస్య ఉండదు .

**జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది**

మీకు గ్యాస్, మలబద్ధకం లేదా అసిడిటీ సమస్యలు ఉంటే, కరివేపాకు నమలడం చాలా మంచిది. ఇది జీర్ణక్రియను మెరుగుపరు-స్తుంది. శరీరం నుండి విషాన్ని తొలగించడంలో సహాయపడుతుంది.

బరువు తగ్గడంలో సహా-యపడుతుంది

కరివేపాకులో ఉండే ఫైబర్, యాంటీ-ఆక్సిడెంట్లు శరీర కొవ్వును తగ్గించడంలో సహాయపడతాయి. మీరు బరువు తగ్గాలని ప్రయత్నిస్తుంటే, ఉదయం ఖాళీ కడుపుతో దీనిని తీసుకోవడం మీకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

కళ్ళు, చర్మానికి ప్రయోజనకరం కరివేపాకు విటమిన్లు A, C లను అందిస్తాయి. ఇవి మీ కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇది జుట్టు మూలాలను బలోపేతం చేస్తుంది. ఉదయం నిద్ర లేచిన తర్వాత, ఖాళీ కడుపుతో 5 కరివేపాకులను నమిలి, ఆపై ఒక గ్లాసు గోరువెచ్చని నీరు తాగితే ఆరోగ్యానికి చాలా మంచిదని నిపుణులు సూచిస్తున్నారు

## శాకాహారులు ప్రోటీన్లు కావాలనుకుంటే..

### ఈ ఆహారాలను రోజూ తినవచ్చు..!

మాంసాహారం తినేవారికి ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయన్న విషయం తెలిసిందే. ప్రోటీన్ల వల్ల కండరాల నిర్మాణం జరుగుతుంది. కండరాలు ఆరోగ్యంగా ఉంటాయి. శరీరానికి శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా పనిచేస్తారు. చురుగ్గా ఉంటారు. కండరాలకు మరమ్మత్తులు కూడా నిర్వహించబడతాయి. దేహానికి దృఢత్వం లభిస్తుంది. అయితే శాకాహారులు ప్రోటీన్ల కోసం ఏయే ఆహారాలను తినాలా అని ఆలోచిస్తుంటారు. ఏయే ఆహారాల్లో ప్రోటీన్లు అధికంగా ఉంటాయో చాలా మందికి తెలియదు. వాస్తవానికి జంతు సంబంధ ప్రోటీన్ల కన్నా వృక్ష సంబంధ ప్రోటీన్లు మనకు ఎంతో మేలు చేస్తాయని పోషకాహార నిపుణులు సైతం చెబుతుంటారు. అయితే వృక్ష సంబంధ ప్రోటీన్లు కావాలంటే శాకాహారులు అందుకు పలు ఆహారాలను తరచూ తినాల్సి ఉంటుంది. ఆ ఆహారాలను తింటే ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి.



**పప్పు దినుసులు..**

పప్పు దినుసులను వృక్ష సంబంధ ప్రోటీన్లకు చక్కని వనరుగా చెప్పవచ్చు. కందిపప్పు, పెసర పప్పు లేదా పెసలు, మినుములు, శనగలు, బీన్స్, చిక్కుడు జాతి గింజలు అన్నీ ఈ కోవకు చెందుతాయి. వీటిల్లో వృక్ష సంబంధ ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. పప్పు దినుసులను ఒక కప్పు మేర ఉడికించి తింటే సుమారుగా 18 గ్రామేల మేర ప్రోటీన్లను పొందవచ్చు. శనగల్లో అయితే 15 గ్రాముల వరకు ప్రోటీన్లు లభిస్తాయి. పప్పు దినుసులు, శనగలను తినడం వల్ల ఫైబర్ కూడా సమృద్ధిగా లభిస్తుంది. ఇది జీర్ణశక్తిని మెరుగు పరు-స్తుంది. కడుపు నిండిన భావన కలిగిస్తుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. శరీరంలోని కొలెస్ట్రాల్ లెవల్స్‌ను సైతం నియంత్రణలో ఉంచుతుంది. పప్పు దినుసులు, శనగల్లో ఐరన్, ఫోలేట్, మెగ్నీషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తి లభించేలా చేస్తాయి. వీటిల్లో ఉండే ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. హార్ట్ ఎటాక్ రాకుండా చూస్తాయి.

**గింజలు, విత్తనాలు..**

సోయా టోఫులోనూ వృక్ష సంబంధ ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. 100 గ్రాముల టోఫును తింటే సుమారుగా 8 నుంచి 15 గ్రాముల ప్రోటీన్లను పొందవచ్చు. దీన్ని సోయాబీన్స్ నుంచి తయారు చేస్తారు. కనుక వృక్ష సంబంధ ప్రోటీన్లను అధికంగా పొందవచ్చు. ఇందులో మన శరీరానికి కావల్సిన 9 అమైనో ఆమ్లాలు ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. టోఫులో క్యాల్షియం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. వివిధ రకాల గింజలు, విత్తనాల్లోనూ వృక్ష సంబంధ ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. బాదంపప్పు, జీడిపప్పు, పిస్తా, వాల్ నట్స్, అవిసె గింజలు, గుమ్మడికాయ విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలను తినవచ్చు. బాదంపప్పును గుప్పెడు తింటే సుమారుగా 7 గ్రాముల ప్రోటీన్లను పొందవచ్చు. గుమ్మడికాయ విత్తనాలను తింటే 10 గ్రాముల ప్రోటీన్లు లభిస్తాయి.

**కినోవా..**

కినోవాను ఆహారంలో భాగం చేసుకున్నా కూడా వృక్ష సంబంధ ప్రోటీన్లను అధికంగా పొందవచ్చు. ఒక కప్పు ఉడకబెట్టిన కినోవాలో సుమారుగా 8 గ్రాముల మేర ప్రోటీన్లు ఉంటాయి. కినోవాను ఆహారంలో భాగం చేసుకుంటే పలు ఇతర ప్రయోజనాలు కూడా కలుగుతాయి. ఇందులో అధికంగా ఉండే ఫైబర్ షుగర్ లెవల్స్‌ను నియంత్రి-స్తుంది. జీర్ణశక్తిని మెరుగు పరుస్తుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. కినోవాను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే ఎంతో మేలు జరుగుతుంది. సెలబ్రిటీలు చాలా మంది దీన్నే తింటారు. ఇది బరువును కూడా నియంత్రణలో ఉంచుతుంది. అయితే శాకాహారులు జంతు సంబంధ ప్రోటీన్లు వద్దని అనుకుంటే పైన తెలిపిన వృక్ష సంబంధ ప్రోటీన్లు ఉండే ఆహారాలను తినవచ్చు. అయితే కొందరు చికెన్, మటన్ లాంటివి తినకపోయినా పాలు, పెరుగు, పనీర్ వంటివి తింటారు. ఇవి నాన్ వెజ్ ఆహారాలు కావు. కనుక శాకాహారులు ప్రోటీన్ల కోసం వీటిని కూడా తీసుకోవచ్చు. ఇలా ఆయా ఆహారాలను తింటుంటే ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి.



**న్యూఢిల్లీ:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ప్రస్తుత ఉద్యోగాల భవిష్యత్తుపై మైక్రోసాఫ్ట్ ఇండియా, సౌత్ ఏషియా ప్రెసిడెంట్ పునీత్ చందోక్ కీలక వ్యాఖ్యలు చేశారు. టెక్ ప్రపంచంలో స్థిరమైన, దీర్ఘకాలిక ఉద్యోగాలు అనుభవిస్తున్న మన తరమే చివరిదని, భవిష్యత్తులో ఉద్యోగాల స్వరూపం పూర్తిగా మారిపోతుందని ఆయన అభిప్రాయపడ్డారు. మైక్రోసాఫ్ట్ ఏఐ టూర్‌లో భాగంగా సీఈఓ సత్య నాదెళ్ల కార్యక్రమం సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

"మీరూ నేనూ స్థిరమైన ఉద్యోగాలు కలిగి ఉండే చివరి తరం. మన పిల్లలు వివిధ రకాల పనుల పోర్ట్‌ఫోలియో (గిగ్ వర్క్) చేపడతారు" అని చందోక్ స్పష్టం చేశారు. ఏఐ ఉద్యోగాలను దొంగిలించదని, కేవలం వాటిని విడదీస్తుందని (అన్‌బండిల్) ఆయన వివరించారు. ఒకప్పుడు ఏదైనా ఒకటి నేర్చుకుని, జీవితాంతం అదే నైపుణ్యంతో కెరీర్‌లో కొనసాగే విధానం ఇకపై పనిచేయదని తెలిపారు.

మారుతున్న కాలంలో అసలైన ముప్పు టెక్నాలజీ కాదని, నేర్చుకోవడానికి నిరాకరించడమేనని చందోక్ హెచ్చరించారు. "ఈ కొత్త ఏఐ యుగంలో నిజమైన పింక్ స్లిప్ ఆటోమేషన్ కాదు, నేర్చుకోవడానికి నిరాకరించడమే" అని ఆయన అన్నారు. ప్రతిరోజూ అప్రస్తుతం కాకుండా ఉండేందుకు నిరంతరం యుద్ధం చేయాల్సిన అవసరం ఉందని, నేర్చుకోవడమనేది ఆక్సిజన్ మాస్క్ లాంటిదని ఆయన పోల్చారు.

ఇదే కార్యక్రమంలో మాట్లాడిన మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల, ఏఐ యుగంలో డేటా అత్యంత కీలకమైన ఆస్తి అని అన్నారు. భారత్‌లో మైక్రోసాఫ్ట్ ఏఐ సాధనాలు విజయవంతంగా పనిచేస్తున్నాయని తెలిపారు. మహారాష్ట్రలో సైబర్ భద్రత కోసం ప్రవేశపెట్టిన టూల్స్ వల్ల నాగ్‌పూర్‌లో సైబర్ నేరాల దర్యాప్తు సమయం 80 శాతం తగ్గిందని ఉదహరించారు. అదానీ సిమెంట్, యస్ బ్యాంక్, ఆదిత్య బిర్లా గ్రూప్ వంటి సంస్థలతో కలిసి ఏఐ ప్రాజెక్టులు చేపడుతున్నట్లు వివరించారు.

ఏఐ యుగంలో రాణించాలంటే నిరంతర అభ్యసనం, నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం తప్పనిసరి అని నిపుణులు సూచిస్తున్న వేళ, చందోక్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## ఎస్‌బీఐ కీలక నిర్ణయం..

**తగ్గిన గృహ, వాహన రుణాల వడ్డీ రేట్లు**

**వివిధ రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించిన ఎస్‌బీఐ**

**గృహ, వాహన, ఎంఎస్‌ఎంఈ రుణాలపై తగ్గనున్న భారం**

**ఎంపిక చేసిన టర్మ్ డిపాజిట్లపై కూడా వడ్డీ రేట్ల కోత**

**ఈ నెల 15 నుంచి అమల్లోకి రానున్న కొత్త రేట్లు**




**న్యూఢిల్లీ:** దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) తన వినియోగదారులకు ఊరట కల్పించే నిర్ణయం తీసుకుంది. పలు కీలక రుణ రేట్లతో పాటు ఎంపిక చేసిన టర్మ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను స్వల్పంగా తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఈ కొత్త రేట్లు ఈ నెల 15 నుంచి అమల్లోకి రానున్నాయి.

ఈ నిర్ణయంతో గృహ, వాహన, ఎంఎస్‌ఎంఈ రుణాల ఈఎంఐల భారం తగ్గనుంది. అన్ని కాలపరిమితులపై మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటు (ఎంసీఎల్ఆర్)ను 5 బేసిస్ పాయింట్ల మేర ఎస్‌బీఐ తగ్గించింది. దీంతో ఏడాది కాలపరిమితి గల ఎంసీఎల్ఆర్ 8.70 శాతానికి చేరింది. అలాగే ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లెండింగ్ రేటు (ఈబీఎల్ఆర్)ను 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 7.90 శాతంగా నిర్ణయించింది. పాత రుణ గ్రహీతలకు వర్తించే బేస్ రేటును కూడా 10.00 శాతం నుంచి 9.90 శాతానికి తగ్గించింది.

మరోవైపు రూ.3 కోట్ల లోపు రిటైల్ టర్మ్ డిపాజిట్లపై కూడా వడ్డీ రేట్లను సవరించింది. 2 నుంచి 3 ఏళ్లలోపు డిపాజిట్లపై వడ్డీని 6.45 శాతం నుంచి 6.40 శాతానికి తగ్గించింది. సీనియర్ సిటిజన్లకు ఇదే కాలపరిమితిపై వడ్డీ రేటు 6.95 శాతం నుంచి 6.90 శాతానికి తగ్గింది. ప్రజాదరణ పొందిన 'అమృత్ వృష్టి' 444-రోజుల డిపాజిట్ పథకంపై వడ్డీ రేటును 6.60 శాతం నుంచి 6.45 శాతానికి తగ్గించింది.

ప్రభుత్వ రంగ బ్యాంకుల ఆర్థిక పనితీరు మెరుగుపడటంతో 2022-23 ఆర్థిక సంవత్సరం నుంచి వాటికి ప్రభుత్వం ఎలాంటి మూలధనం అందించలేదని ఇటీవలే కేంద్రం వెల్లడించిన విషయం తెలిసిందే.

## బేబీ పౌడర్‌తో క్యాన్సర్.. జాన్సన్ అండ్ జాన్సన్ కంపెనీకి భారీ జరిమానా

**బేబీ పౌడర్ వాడకంతో ఇద్దరు మహిళలకు క్యాన్సర్**

**క్యాన్సర్ రిస్క్ గురించి హెచ్చరించలేదన్న న్యాయస్థానం**

**జాన్సన్ అండ్ జాన్సన్‌కు రూ.330 కోట్ల జరిమానా**

**కాలిఫోర్నియా జ్యూరీ సంచలన తీర్పు**




**న్యూఢిల్లీ:** ప్రముఖ ఫార్మా దిగ్గజం జాన్సన్ అండ్ జాన్సన్‌కు అమెరికా కోర్టులో మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ సంస్థకు చెందిన బేబీ పౌడర్ వాడకం వల్ల తమకు ఒవేరియన్ క్యాన్సర్ వచ్చిందని ఇద్దరు మహిళలు దాఖలు చేసిన కేసులో వారికి అనుకూలంగా తీర్పు వెలువడింది. క్యాన్సర్ ముప్పు గురించి వినియోగదారులను హెచ్చరించడంలో కంపెనీ విఫలమైందని నిర్ధారించిన కాలిఫోర్నియా జ్యూరీ, బాధితులకు 40 మిలియన్ డాలర్లు (సుమారు రూ.330 కోట్లు) నష్టపరిహారంగా చెల్లించాలని ఆదేశించింది.

ఈ తీర్పు ప్రకారం ఒక బాధితురాలికి 18 మిలియన్ డాలర్లు, మరో బాధితురాలికి 22 మిలియన్ డాలర్లు పరిహారంగా అందుతాయి. దశాబ్దాలుగా తాము జాన్సన్ అండ్ జాన్సన్ బేబీ పౌడర్‌ను వాడుతున్నామని, దానిలో ఉన్న ఆరోగ్య ప్రమాదాల గురించి తమకు తెలియదని బాధితులు తమ పిటిషన్‌లో ఆరోపించారు. వారి వాదనలతో ఏకీభవించిన జ్యూరీ ఈ మేరకు తీర్పు ఇచ్చింది.

టాల్క్ ఆధారిత బేబీ పౌడర్ భద్రతకు సంబంధించి జాన్సన్ అండ్ జాన్సన్ కంపెనీ న్యాయపరమైన చిక్కులను ఎదుర్కోవడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా ప్రపంచవ్యాప్తంగా వేలాది కేసులు దాఖలు కాగా, పలు తీర్పులు కంపెనీకి వ్యతిరేకంగా వచ్చాయి. తాజా తీర్పుతో సంస్థకు మరోసారి చట్టపరంగా ఇబ్బందులు తప్పలేదు.

### ఈ షరతులు వర్తిస్తాయి..!

**బెంగళూరు:** బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం మళ్లీ ఐపీఎల్ మ్యాచ్‌లతో కళకళలాడనుంది. తొక్కిసలాట తర్వాత వెలవెలబోతున్న ఈ మైదానంలో మ్యాచ్‌ల నిర్వహణకు కర్నాటక ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఇటీవలే రాష్ట్రం నుంచి ఐపీఎల్ మ్యాచ్‌లను తరలిపోనివ్వమని చెప్పిన డిప్యూటీ సీఎం శివకుమార్ తమ సర్కార్ తరఫున చేయాల్సిన ఏర్పాట్లన్నీ చేశారు. అంతేకాదు బెంగళూరు ఇమేజ్‌ను కాపాడేందుకు అవసరమైన జాగ్రత్తలు, షరతులు తప్పనిసరని ఆయన వెల్లడించారు.

జూన్ 4న తొక్కిసలాట తర్వాత చిన్నస్వామి స్టేడియంలో భద్రతా లోపాలు ఉన్నాయని ఏకసభ్య కమిషన్ తీర్పునిచ్చింది. అందుకని పోలీసులు కర్నాటక క్రికెట్ సంఘానికి ఎన్‌వోసీ ఇవ్వడం లేదు. దాంతో.. స్వతంత్ర సభ్యుడి నుంచి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ కోసం కర్నాటక ప్రభుత్వం పావులు కదిపింది. కేఎస్‌సీఏకు అన్ని విధాలా సహకరించిన కర్నాటక సర్కార్ చిన్నస్వామికి పూర్వవైభవం తీసుకురానుంది.

'ఐపీఎల్ మ్యాచ్‌ల గురించి నిర్ణయానికి వచ్చాం. ఈసారి బెంగళూరు ఆతిథ్యమిస్తుందని నమ్మకంతో ఉన్నాం. కర్నాటక క్రికెట్ సంఘం అధికారులతో సమావేశం భద్రతా, ఇతర ఏర్పాట్లకు సంబంధించిన చర్యలపై చర్చించాలని హోం మంత్రి జి.పరమేశ్వరను కోరాం. చిన్నస్వామిలో ఐపీఎల్ మ్యాచ్‌లు జరిపి తీరుతాం. తొక్కిసలాట జరిగిందనే సాకుతో బెంగళూరు ప్రతిష్టను దెబ్బతీయాలనుకోవడం సమంజసం కాదు' అని శివకుమార్ పేర్కొన్నారు.

### కోర్టు కేసు.. ఎన్‌వోసీ..

ఆర్సీబీ విక్టరీ పరేడ్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనతో చిన్నస్వామి స్టేడియం మ్యాచ్‌లకు దూరమైంది. పదకొండు మంది మృతికి కారణమైనందున కోర్టు కేసు.. పోలీసులు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వకపోవడంతో.. ఆరు నెలలుగా ఇక్కడ ఒక్క మ్యాచ్ జరగడం లేదు. ఐపీఎల్ మ్యాచ్‌లను కూడా చిన్నస్వామి నుంచి తరలిస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. చిన్నస్వామి స్టేడియం బెంగళూరుకు గర్వకారణమని చెప్పిన ఆయన.. ఎలాగైనా రాష్ట్రంలో ఐపీఎల్ మ్యాచ్‌లు నిర్వహిస్తామని అన్నారు.

'భవిష్యత్‌లో తొక్కిసలాట వంటి దుర్ఘటనలు జరగకుండా జాగ్రత్తపడుతాం. రాబోయే రోజుల్లో కర్నాటక క్రికెట్ స్టేడియం ఆధ్వర్యంలోని చిన్నస్వామిలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తాం.





చిన్నస్వామి మన బెంగళూరుకు గర్వకారణం. స్టేడియంలో మ్యాచ్‌లు ఆడించేటప్పుడు భారీగా అభిమానులను అనుమతించకుండా చర్యలు తీసుకుంటాం. అంతేకాదు చిన్నస్వామికి ప్రత్యామ్నాయంగా ఒక పెద్ద స్టేడియం నిర్మిస్తాం. నిరుడు తొక్కిసలాట తర్వాత నెలకొన్న పరిస్థితులతో ఐపీఎల్ మ్యాచ్‌లను బెంగళూరు నుంచి తలరిస్తారనే వార్తలు వస్తున్నాయి. అయితే.. ఇప్పటికిప్పుడు అలాంటి నిర్ణయం తీసుకోరని అనుకుంటున్నా. చిన్నస్వామిలోనే ఐపీఎల్ ఆడిస్తాం. అందుకు అవసరమైన న్యాయపరమైన చర్యలు తీసుకుంటాం' అని శివకుమార్ తెలిపారు. డిసెంబర్ 16న అబుధాబీలో ఐపీఎల్ మినీ వేలం జరుగనుంది. అనంతరం కొన్ని రోజుల్లోనే టోర్నీ షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశముంది.

## కెప్టెన్ పని టాస్ వేయడమే కాదు
## సూర్యపై ఆకాశ్ చోప్రా ఘాటు వ్యాఖ్యలు

**పరుగులు చేయడం కూడా కెప్టెన్ బాధ్యతేనని స్పష్టీకరణ**

**సూర్యతో పాటు వైస్ కెప్టెన్ గిల్ ఫామ్ కూడా ఆందోళనకరమేనన్న చోప్రా**

**ప్రపంచకప్‌కు ముందు వీరిద్దరూ ఫామ్ అందుకోవడం అత్యవసరమని సూచన**



**న్యూఢిల్లీ:** టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఫామ్‌పై భారత మాజీ ఓపెనర్ ఆకాశ్ చోప్రా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. కెప్టెన్ పని కేవలం టాస్ వేసి, బౌలర్లను మార్చడమే కాదని, పరుగులు చేయడం కూడా అతని బాధ్యత అని చురకలంటించాడు. 2024 టీ20 ప్రపంచకప్ తర్వాత సూర్యకుమార్ పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో చోప్రా ఈ వ్యాఖ్యలు చేశాడు.

తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ, "మీరు జట్టుకు కెప్టెన్. కానీ కెప్టెన్సీ అంటే టాస్ వేయడం, వ్యూహాలు రచించడం మాత్రమే కాదు. టాప్-4లో బ్యాటింగ్ చేసేటప్పుడు పరుగులు చేయడం మీ ప్రధాన కర్తవ్యం. చాలా మ్యాచ్‌లు గడిచిపోయాయి. గత 17 ఇన్నింగ్స్‌లలో మీ సగటు 14 మాత్రమే. ఒక్క అర్ధ సెంచరీ కూడా లేదు. ఇది ఆందోళన కలిగించే విషయం" అని చోప్రా తెలిపాడు.

సూర్యకుమార్‌తో పాటు వైస్-కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఫామ్ కూడా జట్టుకు పెద్ద తలనొప్పిగా మారిందని ఆకాశ్ చోప్రా ఆందోళన వ్యక్తం చేశాడు. "కెప్టెన్, వైస్-కెప్టెన్ ఇద్దరూ పరుగులు చేయకపోతే, ప్రపంచకప్ బరిలోకి దిగేటప్పుడు ఆత్మవిశ్వాసంతో ఉండలేరు. వీరిద్దరూ రాణించడం జట్టుకు అత్యవసరం" అని అభిప్రాయపడ్డాడు.

2024 ప్రపంచకప్ తర్వాత సూర్యకుమార్ 26 ఇన్నింగ్స్‌లలో 18.73 సగటుతో 431 పరుగులు చేయగా, గిల్ 14 ఇన్నింగ్స్‌లలో 23.90 సగటుతో 263 పరుగులు మాత్రమే చేశాడు. వీరిద్దరి వైఫల్యం దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టీ20లో జట్టు ఓటమికి కారణమైంది. 2026 ప్రపంచకప్‌కు ముందు కేవలం ఎనిమిది మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉన్నందున, ఈ ఇద్దరు స్టార్ బ్యాటర్లు త్వరగా ఫామ్ అందుకోవాలని జట్టు యాజమాన్యం కోరుకుంటోంది.

## రెండో టీ20లో టీమిండియా ఓటమి..

**రాబిన్ ఊతప్ప కీలక వ్యాఖ్యలు**

**సూర్యకుమార్ అనుసరిస్తున్న విధానం తనకు నచ్చలేదన్న ఊతప్ప**

**భారీ లక్ష్యాన్ని ఛేదిస్తున్నప్పుడు మంచి బ్యాటర్లను బరిలోకి దించాలని వ్యాఖ్య**

**ప్రారంభంలో వికెట్లు కోల్పోయినప్పుడు నిలకడగా ఆడే ఆటగాడు అవసరమన్న ఊతప్ప**



**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో టీమిండియా పరాజయం పాలైంది. ఈ మ్యాచ్‌లో బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చేయడం కూడా జట్టు ఓటమికి ఒక కారణమని మాజీ క్రికెటర్లు భావిస్తున్నారు. మ్యాచ్ ఓటమిపై మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప స్పందిస్తూ, సూర్యకుమార్ యాదవ్ అనుసరించిన విధానం తనకు నచ్చలేదని అన్నాడు. భారీ లక్ష్యాన్ని ఛేదించేటప్పుడు ఉత్తమ బ్యాటర్లను ముందుగా పంపాలని అభిప్రాయపడ్డాడు.

లోయర్ ఆర్డర్‌లో దూకుడుగా ఆడే ఆటగాడిని టాప్ ఆర్డర్‌కు ప్రమోట్ చేస్తే అతను చెలరేగి ఆడాలని ఊతప్ప పేర్కొన్నాడు. రెండో టీ20లో అక్షర్ పటేల్ అలా వచ్చి 21 బంతుల్లో 21 పరుగులు మాత్రమే చేశాడని తెలిపాడు. హిట్టింగ్‌కు ప్రయత్నించి వికెట్ కోల్పోయినా పర్వాలేదు కానీ, పరుగులు రాబట్టలేకపోయాడని అభిప్రాయపడ్డాడు. అక్షర్ పటేల్‌ను టాప్ ఆర్డర్‌లో పంపాలనే సూర్యకుమార్ యాదవ్ నిర్ణయం తనకు నచ్చలేదని స్పష్టం చేశాడు.

మొదటి లేదా రెండో ఓవర్‌లో వికెట్ కోల్పోయినప్పుడు నిలకడగా ఆడే ఆటగాడు అవసరమని ఊతప్ప అన్నాడు. ఇక్కడ ఏదో పొరపాటు జరుగుతోందని, ఇది అలవాటుగా మారకముందే టీమిండియా దీనిని సరిదిద్దుకోవాలని సూచించాడు. మొదట బ్యాటింగ్ చేసినా, లక్ష్య ఛేదనకు దిగినా మొదటి ముగ్గురు బ్యాటర్లను పదేపదే మార్చకూడదని అభిప్రాయపడ్డాడు. ఇవి కీలక స్థానాలని, సరైన సందర్భంలో మాత్రమే పించ్ హిట్టర్‌ను ఉపయోగించాలని వ్యాఖ్యానించాడు. ప్రపంచ కప్‌కు ముందు ఎక్కువ ప్రయోగాలు చేయడం జట్టుకు నష్టం చేకూరుస్తుందని హెచ్చరించాడు.

## ప్రారంభమైన మెస్సి ఇండియా టూర్..

**కోల్‌కతాలో 70 అడుగుల విగ్రహం ఆవిష్కరణ**

**భారత్‌లో అడుగుపెట్టిన ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి**

**కోల్‌కతాలో ప్రారంభమైన 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా'**

**కోల్‌కతా:** ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి 14 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మరోసారి భారత్‌లో అడుగుపెట్టారు. 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా'లో భాగంగా ఈ తెల్లవారుజామున కోల్‌కతాకు చేరుకున్నారు. ఆయనతో పాటు సహచర క్రీడాకారులు లూయిస్ సువారెజ్, రోడ్రిగో డిపాల్ కూడా వచ్చారు. కోల్‌కతా విమానాశ్రయంలో మెస్సికి అభిమానులు అర్జెంటీనా జెండాలతో ఘన స్వాగతం పలికారు. 'మెస్సి.. మెస్సి' అంటూ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం భద్రతా కారణాల దృష్ట్యా, లేక్‌టౌన్‌లోని తన 70 అడుగుల విగ్రహాన్ని బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్‌తో కలిసి వర్చువల్‌గా ఆవిష్కరించారు. సాయంత్రం పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీతో ఆయన భేటీ కానున్నారు.

కోల్‌కతా కార్యక్రమం ముగిసిన వెంటనే మెస్సి హైదరాబాద్‌కు బయలుదేరతారు. ఇక్కడ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో జరిగే ఓ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 'గోట్ కప్' పేరుతో ఉప్పల్ స్టేడియంలో జరిగే ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ మ్యాచ్‌లో ఆడనున్నారు. ఈ మ్యాచ్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఆయన ఫుట్‌బాల్ ఆడనుండటం విశేషం.






ఈ మ్యాచ్ ను వీక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హైదరాబాద్‌కు వస్తున్నారు.

మొత్తం 72 గంటల పాటు సాగే ఈ పర్యటనలో భాగంగా మెస్సి డిసెంబర్ 14న ముంబయిలో, 15న ఢిల్లీలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో భేటీ అనంతరం ఆయన పర్యటన ముగియనుంది.

